




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 282 | ది. 21-1-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 282 | Date : 21-1-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |


# పెట్టుబడులకు ఏపీని మించింది లేదు

● రాష్ట్రానికి రండి... పరిస్థితులు గమనించండి ● దావోస్ వేదికపై పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు పిలుపు ● 'ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్' అంశంపై సీఎం ప్రసంగం



**దావోస్,జనవరి 20 (వార్తాప్రభ) :** ఏపీని మించిన అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని, పారిశ్రామికవేత్తలకు రాష్ట్రం అతిపెద్ద మార్కెట్ అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్‌లోని వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికపై అన్నారు. ఏపీకి వచ్చి రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తోన్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితుల్ని స్వయంగా పరిశీలించాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను చూశాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్ ప్రపంచ శక్తిగా మారుతుందని, అందులో ఏపీ మొదట నిలుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. దావోస్ పర్యటనలో రెండో రోజు జరిగిన 'ది ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్' అంశంపై సీఐఐ బ్రేక్ ఫాస్ట్ సెషన్‌లో సీఎం ప్రసంగించారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ ఆకర్షించినట్టు చెప్పారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఇంధనం, డిజిటల్ ఇన్ ఫ్రా, లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులకు నెలకొన్న అవకాశాలపై సెషన్‌లో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, తదితర రంగాల్లో పెట్టుబడుల గురించి ముఖ్యమంత్రి వివరించారు. గ్రీన్ అమ్మోనియా, గూగుల్ పెట్టుబడులు, ఏపీ బ్రాండ్ ఇమేజ్ గురించి పారిశ్రామిక వేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవే కనెక్టివిటీ తదితర అంశాలపై దృష్టి పెట్టినట్టు చెప్పారు. ఏపీలో కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అన్ని విధాలుగా సహకరిస్తోందని, వ్యవసాయం రంగంతో పాటు వైద్య రంగంలోను డ్రోన్లను ఉపయోగిస్తామని సీఎం చెప్పారు. 2026లో డ్రోన్ అంబులెన్స్ కూడా ఏపీ నుంచి లాంచ్ చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. 1,054 కిలోమీటర్ల సముద్ర తీరం, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఏపీ బలమని చెప్పారు. వచ్చే 3-4 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందన్నారు.

**బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్ ఆంధ్రప్రదేశ్..** 'దశాబ్దాలుగా దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరవుతున్నాను. దావోస్‌కు వచ్చిన ప్రతిసారీ పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటాను. కొత్త ఆలోచనలు పంచుకుంటాను. టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని పాలసీలు రూపొందిస్తాను. దావోస్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలు అర్థం చేసుకుని రాష్ట్రాన్ని బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుస్తున్నాం. నాలెడ్జ్ ఎకానమీ దేశ ఆర్థిక వ్యవస్థనే మారుస్తుంది. సంపద సృష్టి జరుగుతుంది. భారతీయులు... అందులోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో ముందుంటారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటేనే అద్భుత ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది. మరే దేశంలో లేని యువశక్తి భారత్‌లో ఉంది. దేశానికి నేడు తిరుగులేని సమర్థ నాయకత్వం ఉంది. గతంలో పారిశ్రామికవేత్తలను ఏపీకి తీసుకురావాలంటే చాలా కష్టపడాల్సి వచ్చేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవు. తెలుగు ప్రజల విజయాలు, ఏపీ బ్రాండ్ సానుకూల అంశంగా మారాయి. ప్రతీ రంగంలో నిర్దిష్ట లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. 'కలిసి ఎదుగుదాం... కలిసి పయనిద్దాం... భవిష్యత్‌ని కలిసి నిర్మిద్దాం...' అని ముఖ్యమంత్రి అన్నారు. బ్రేక్‌ఫాస్ట్ సెషన్?లో సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, మాస్టర్ కార్డ్ సీఏఓ, కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ సహా విదేశీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. సెషన్‌కి హాజరైన జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తల దగ్గరకు వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మీయంగా పలకరించారు.

# తెలంగాణతో భాగస్వామ్యానికి గూగుల్ ఆసక్తి

● సీఎం రేవంత్ రెడ్డితో గూగుల్ ఏపీఏసీ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా సమావేశం

● ట్రాఫిక్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్‌లు, వ్యవసాయం, క్లైమేట్ చేంజ్ రంగాల్లో సహకారం






**దావోస్,జనవరి 20 (వార్తాప్రభ) :** ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ వివిధ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చింది. వ్యవసాయం, వాతావరణ మార్పు, పట్టణ కాలుష్య సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకుంటామని తెలిపింది. ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, స్టార్టప్‌లలో భాగస్వామ్యం పంచుకునేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గూగుల్ ఆసియా పసిఫిక్ ఏరియా (ఏపీఏసీ) ప్రెసిడెంట్ సంజయ్ గుప్తాతో సమావేశమయ్యారు. ప్రధానంగా వాతావరణంలో పెను మార్పులు, వ్యవసాయంపై దాని ప్రభావం, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న కాలుష్యం వంటి సమస్యల పరిష్కారాలపై సమగ్రంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి నమూనాను వివరించారు. కోర్ హైదరాబాద్ సిటీని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను వివరించారు. ట్రాఫిక్ కంట్రోల్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్ ఇన్నోవేషన్‌కు మరింత మద్దతు వంటి రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. తొలి గూగుల్ ఫర్ స్టార్టప్స్ హబ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినందుకు గూగుల్ బృందానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ రంగంలో ఎరువుల అతిగా వినియోగం వల్ల ఏర్పడుతున్న సమస్యలు, రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరంపై ఈ సమావేశంలో ప్రతినిధుల బృందం చర్చించింది. సమస్యల పరిష్కారానికి, సమస్యలు తలెత్తకుండా నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గూగుల్ ఏపీఏసీ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా మాట్లాడుతూ, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, స్టార్టప్‌లు మరియు వాతావరణ మార్పు అంశాల్లో తెలంగాణకు పూర్తి స్థాయిలో మద్దతు అందించేందుకు గూగుల్ సిద్ధంగా ఉందని తెలిపారు. సీఎంతో పాటు సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విస్తృత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, బీఎఫ్ఎస్ఐ స్కిల్లింగ్, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలాతో భాగస్వామ్యం, ఏఐ పాఠ్యాంశాల అమలును ప్రధానంగా ప్రస్తావించారు. ప్రభుత్వం పాఠశాలలకు ఉచిత విద్యుత్ సరఫరా, టీ-ఫైబర్ ద్వారా హైస్పీడ్ ఇంటర్నెట్ అందిస్తుందని వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# గ్రీన్ ఎనర్జీ రంగంలో 2029 నాటికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల సాధనే లక్ష్యం

● ఏపీ ఇప్పటికే రూ.5.22 లక్షల కోట్ల మేర క్లీన్ ఎనర్జీ పెట్టుబడులు ● తద్వారా పునరుత్పాదక శక్తి, అనుబంధ రంగాల్లో 2.7 లక్షల ఉద్యోగాల కల్పన ● సస్టైనబులిటీపై సీఐఐ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్



**దావోస్(స్విట్జర్లాండ్),జనవరి 20 (వార్తాప్రభ) :** గ్రీన్ ఎనర్జీ రంగంలో 2029 నాటికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల సాధనే లక్ష్యం. క్లీన్ ఎనర్జీ రంగంలో ఏపీ ఇప్పటికే రూ.5.22 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. తద్వారా పునరుత్పాదక శక్తి, అనుబంధ రంగాల్లో 2.7 లక్షల ఉద్యోగాలు రానున్నాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సుస్థిరతను విస్తృతస్థాయిలో అమలుచేయడం: ప్రపంచ పరివర్తనకు మార్గాలు అనే అంశంపై సీఐఐ ఆధ్వర్యంలో దావోస్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఐఐ నిర్వహించిన ఈ సమయోచిత చర్చలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నాను. సస్టైనబులిటీ ఇప్పుడు ఉద్దేశాల దశను దాటి అమలు దశలోకి ప్రవేశించింది. ఇది కార్యాచరణకు అంకితమైన దశాబ్దం. సస్టైనబులిటీని మూడు విధాలుగా చూస్తున్నాం. మొదటిది ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా మేం 6 గిగావాట్ల డేటా సెంటర్ల సామర్థ్యాన్ని రాష్ట్రంలో నెలకొల్పుతున్నాం. ఇందుకు అవసరమైన విద్యుత్ ను కాలుష్యరహితంగా అందించడానికి ప్రభుత్వం 24 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టడం జరిగింది. విశాఖలో గూగుల్ ఏఐ హబ్?ను ఇప్పటికే ప్రారంభించాం. ఇది భారతదేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి. ఇది డిజిటల్ గ్రోత్, క్లీన్ ఎనర్జీ ఒకేసారి ముందుకు సాగాల్సిన అవసరాన్ని స్పష్టంగా చూపిస్తోంది. రెండోది ఉద్యోగాల కల్పన కోసం ఏర్పాటైన కేబినెట్ కమిటీ ఛైర్మన్‌గా నేను అవుట్ కమ్స్ పైనే దృష్టి పెడతాను. ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక శక్తి, అనుబంధ రంగాల్లో అమలులో ఉన్న ప్రాజెక్టుల ద్వారా 2.7 లక్షలకు పైగా ఉద్యోగాలు రానున్నాయి. మూడోది ఏపీలో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని ఆమోదించడం జరిగింది. తద్వారా గ్రీన్ ఎనర్జీ రంగంలో 2029 నాటికి 125 బిలియన్ డాలర్ల (రూ.10 లక్షల కోట్లు) గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇవి సౌర, గాలి, నిల్వ (స్టోరేజ్), గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా రంగాల్లో రానున్నాయి. మేం కేవలం కెపాసిటీ మాత్రమే కాకుండా మ్యానుఫ్యాక్చరింగ్, స్కిల్స్, సప్లై చైన్స్ సహా పూర్తి ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నాం. గత 18 నెలల కాలం ఇందుకు బలమైన నిదర్శనం.

# నూతన ఆర్టీఐ కమీషనర్లచే ప్రమాణ స్వీకారం చేయించిన సిఎస్ విజయానంద్



**అమరావతి,జనవరి 20 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషన్ కు నూతనంగా నియమితులైన కమీషనర్లచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈమేరకు మంగళవారం ఎపి సచివాలయంలో నూతన కమీషనర్లతో ప్రమాణం చేయించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషన్ కు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ కమీషనర్ సహా ఇతర కమీషనర్లను నియమిం చడం జరిగింది.రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ వారి ఆదేశాల మేరకు ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నూతన కమీషనర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర సమాచార కమీషన్ చీఫ్ కమీషనర్ గా వజ్జా శ్రీనివాసరావుతో ముందుగా సిఎస్ విజయానంద్ ప్రమాణం చేయించారు.

# "వార్తాప్రభ" నూతన సం. క్యాలెండర్‌ను ఆవిష్కరించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్..



**కూకట్‌పల్లి,జనవరి 20 (వార్తాప్రభ) :** "వార్తాప్రభ" 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆవిష్కరించారు. మంగళవారం కైత్రాపూర్‌లోని తన కార్యాలయంలో "వార్తా ప్రభ" కూకట్‌పల్లి ఇంచార్జ్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో రూపొందిం చిన "వార్తా ప్రభ" నూతన సంవత్సర క్యాలెండర్?ను ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మద్దిరెడ్డి యుగంధర్ రెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భం గా టీపీసీసీ ఉపాధ్యక్షులు,కూకట్‌పల్లి ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ పత్రికలు సమాజానికి దిశానిర్దేశం చేస్తూ ప్రజలు--ప్రభుత్వం మధ్య వారధిగా పనిచేస్తున్నాయని అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకు వచ్చి, పరిష్కారానికి దోహదపడటంలో వార్తాపత్రికల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మ వేణు,మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మెన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్,గాదె శివా చౌదరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.


మహారాజశ్రీ విజయవాడ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ లో

ఓ.ఎస్.నెంబర్. 1803/2024

బిట్వీన్ :-

ఐసిఐసి బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ, రిప్రజెంటెడ్ బై జిపిఏ హోల్డర్, విజయవాడ.

... వాది

మరియు

శ్రీధర్ గొల్ల, S/o.గంగాధర్ రావు గొల్ల, నివాసం : డోర్ నెం.22-12-38, లాలా పేట్, పెద్ద మసీదు వెనుక, గుంటూరు బజార్, గుంటూరు - 522003.

... ప్రతివాది

పై నెంబరు దావా నందు పైన తెలిపిన ప్రతివాదికి దావా సమన్లు అందజేయు నిమిత్తం ది. 29-01-2026 వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాది వాయిదా రోజు ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మానము కాబడునని ఇందు మూలముగా తెలియజేయటమైనది.

**వాయిదా తేది : 29-01-2026**

(కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారము)

ఇట్లు

**కునుకు రాజశేఖర్**

వాది తరుపు అడ్వకేట్

గాంధీనగర్, విజయవాడ - 520003.

20-01-2026


# మంగళగిరి రోటరీ క్లబ్ 1086 బాలికలకు ఉచిత గర్భాశయ క్యాన్సర్ రక్షణ టీకా శిబిరం



**గుంటూరు/మంగళగిరి,జనవరి 20 (వార్తాప్రభ) :** మహిళా ఆరోగ్య సంరక్షణ లక్ష్యంతో మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకా శిబిరం నిర్వహించారు. మంగళవారం నిడమర్రు రోడ్డులోని అరవింద్ మోడల్ పాఠశాల సమీపంలోని మహాలక్ష్మి మైదానంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ప్రజల నుండి విస్తృత స్పందన లభించింది. కార్యక్రమ ప్రారంభోత్సవానికి రోటరీ జిల్లా గవర్నర్ డాక్టర్ ఎస్.వి. రాంప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు మాజీ జిల్లా గవర్నర్లు వడ్లమాని రవి, తాళ్ల రాజశేఖర్ రెడ్డి, రోటరీ జిల్లా గవర్నర్ వందన భల్ల, మంగళగిరి--తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్. అలీంబాషా, వైద్య నిపుణులు డాక్టర్ వాసుదేవ్ చతుర్వేది, డాక్టర్ టి. మహతి పాల్గొన్నారు. ఈ సందర్భంలో రోటరీ సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని వారు ప్రశంసించారు.


దస్తావేజులు పోయినవి

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, గాయత్రీనగర్, రామచంద్రనగర్, ఎమ్ ఎన్‌క్లేవ్, సెకండ్‌ఫ్లోర్, డోరు నెం.59-7-5 కాపురస్తులు భీమల్‌కుమార్ దోశి గారి కుమారుడు దోశి మనిష్‌కుమార్ అను నేను మరియు నా భార్య మోనిక దోశి పేరిట ది.29-07-2015వ తేదీన మంగళగిరి సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో నెం. 10708/2015, 10709/2015రుగా రిజిష్ట్రీ కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజులను తీసుకొని, నా ఇంటి నుండి మొగల్రాజపురం, సిద్ధార్థ కాలేజి వద్ద జిరాక్సు తీయించుకొనుటకు వెళ్లు సందర్భంలో మార్గమధ్యంలో రెండు ఒరిజినల్ దస్తావేజులు కలిగిన కవర్ ది.06-01-2026వ తేదీన జారి పడిపోయినవి. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజులు కనవడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజులను ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9440280906



# డిపార్ట్ మెంట్ల వారీగా శాఖల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్,జనవరి 20 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా (ఫెర్టిలైజర్) యాప్ ను కేంద్ర ఫెర్టిలైజర్ శాఖ అభినందించిందని మంత్రి తుమ్మల తెలిపారు. వచ్చే ఖరీఫ్ కల్లా ఈ యాప్ ను రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి తేవాలని అన్నారు. సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేషన్ మరియు హార్టికల్చర్ శాఖల పురోగతిపై వ్యవసాయశాఖ సెక్రటరీ ,ఆయా శాఖల డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం మరియు తెలంగాణ విజన్ 2047 కార్యాచరణ ప్రణాళికలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు రైతులకు పూర్తిస్థాయిలో చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నప్పటికి, మార్కెట్లో నకిలీ ఆర్గానిక్ లేబుల్లతో నకిలీ ఉత్పత్తులు చలామణీ అవుతున్నందున నిజమైన ఆర్గానిక్ పంటలు పండించే రైతులకు నష్టం చేకూరుతుందని మంత్రిగారు అన్నారు. ఇందుకోసం వ్యవసాయ శాఖ ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇచ్చే విధంగా ఒక యాప్ తీసుకురానుందని అన్నారు.


CHANGE OF NAME

I, MOHAMMAD NAZAR HUSSAIN (New Name), S/o.MOHAMMAD HUSSAIN, D.No.17-11-8C1, 4th Street, Revenue Colony, Dairyfarm Center, Kakinada, Kakinada District, Andhra Pradesh-533001. I have changed my name from Mohammed Nazar Hussain(Old Name) to MOHAMMAD NAZAR HUSSAIN (New Name). Hence-forth be known/called as "Mohammad Nazar Hussain". This is kind information to all concerned MOHAMMED NAZAR HUSSAIN.





## నాగేశ్వరావు పేటలో సీసీ రోడ్డుకు శంఖుస్థాపన చేసిన శాసనసభ్యులు కాగిత



**పెడన,జనవరి 20 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం నాగేశ్వరావు పేట గ్రామంలో సీసీ రోడ్డు కు నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శంఖు స్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసి రావు డీసీ చైర్మన్ బొర్రా కాశీ నాగేశ్వరావుపేట ప్రెసిడెంట్ తాతా రాజ నాగేశ్వరరావు పేట గ్రామ నాయకులు మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దోషులను శిక్షించాలి

### -ఎంపీపీ గద్దల మల్లయ్య డిమాండ్



**విస్సన్నపేట,జనవరి 20 (వార్తాప్రభ) :** మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త మందా సాల్మన్ హత్యకు సహకరించిన దోషులను శిక్షించాలని ఎంపీపీ గద్దల మల్లయ్య డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో చెప్పే మాటలో ఎన్నికల తర్వాత లేవని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కుటుంబాలపై వివక్ష మానాలని గురజాల నియోజకవర్గం లో దళిత కుటుంబ వైసిపి కార్యకర్తపై దాడి జరిగితే ఆ మృతిని అవహేళన చేస్తూ మాట్లాడటం దారుణమని సామాన్యుడు ప్రాణం కింద లెక్క రాదా అని ఆయన ప్రశ్నించారు. సిబిఐ కి అప్పచెప్పాలని ఎంపీపీ అన్నారు.

## ఐ లవ్ మన నర్సాపురం ఎలక్ట్రిక్ లైట్ బోర్డ్ ఆవిష్కరణ



**విస్సన్నపేట,జనవరి 20 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో నరసాపురం గ్రామంలో ఐ లవ్ మన నరసాపురం ఎలక్ట్రిక్ లైట్ బోర్డును ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు కోటిరెడ్డి సుబ్రహ్మణ్యేశ్వర రావు( బుద్దయ్య ), ఎంపీడీవో చిన్న రాట్నాలు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ గ్రామాన బోర్డ్ ఏర్పాటు చేయటం స్థానికంగా సెల్ ఫోన్లు వాడేవారు సెల్ఫీ ఫోటోలు తీసుకొని తమ డిపిలుగా పెట్టుకుంటున్నారని గ్రామ గ్రామాన సెల్ఫీ స్పాట్ ఐకాన్ గా ఉంటుందని చెప్పారు. ఫేస్బుక్ వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ టెలిగ్రామ్ తదితర మాధ్యమాలలో పోస్ట్ చేయటం వలన ప్రపంచంలో ఉన్న నరసాపురం గ్రామానికి చెందిన ఎన్నారైలు వారి కుటుంబాలకు గుర్తుండిపోయే విధంగా స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా గ్రామ గ్రామాన సంబంధిత గ్రామాల పేరున ఎలక్ట్రిక్ బోర్డు ఏర్పాటు చేయడం ఎంపీడీవో చిన్న రాట్నాలు చొరవకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వాతి,టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు జెవి రవీంద్ర, సిద్దా సాహెబ్,రామారావు,సతీష్, పజూరి చెన్నారావు,అరుణ్ కుమార్,గంధం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**తిరువూరు,జనవరి 20 (వార్తాప్రభ) :** తిరువూరు మండల ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య మహిళల భాగం ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మహణం దినోత్సవం సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జంగాల మురళి కృష్ణ ఆధ్వర్యంలో వాసవి మాత చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించిన సెక్టార్ వన్ ఎస్సై శాతకర్ణి ఎస్సై కృష్ణారెడ్డి అనంతరం వాసవి మాత ఆత్మార్పణ సందర్భంగా ఆమెను స్మరించుకుంటూ పేదలకు చీరలు దుప్పట్లు ఆర్యవైశ్య సంఘ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు ఇద్దరు ఎస్సైలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జంగాల మురళీకృష్ణ కౌన్సిలర్ సురేంద్ర గుడిమెట్ల రాము దోసపాటి రవి కుందా వెంకటేశ్వరరావు మరియు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు

## పెడన అన్నా క్యాంటీన్ సలహా మండలి చైర్మన్ గా మట్టా పావని



**పెడన,జనవరి 20 (వార్తాప్రభ) :** అన్నా క్యాంటీన్ సలహా మండలి చైర్మన్ గా జనసేన పార్టీ ఏకైక కౌన్సిలర్ మట్టా శివపావని నియమితులయ్యారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసారు.చైర్మన్ తో పాటు సభ్యులు గా వి నాగరాజు పఠాన్ గౌసియా రౌతుల దేశియ్య తోట కనకదుర్గ లతోపాటు అన్నా క్యాంటీన్ నోడల్ అధికారి రామాంజనేయులు మెంబర్ కన్వీనర్ గా నియమితులయ్యారు.తనకు చైర్మన్ పదవి రావడానికి సహకరించిన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు కు పావని కృతజ్ఞతలు తెలిపారు.క్యాంటీన్ నిర్వహణ పనితీరు తో పాటు పలు అంశాలను వీరు పర్యవేక్షించాల్సి ఉంటుంది.


## ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవీ మాతకు ఆత్మార్పణ దినోత్సవం

**పెడన,జనవరి 20 (వార్తాప్రభ) :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఉత్సవ విగ్రహానికి 18 రకాల ద్రవ్యములతో ప్రత్యేక అభిషేకాలు పూజలను శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు సాయిబాబు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి మాత మూల విరాట్ కి అలంకరించిన 140 అంచు చీరలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు మామిడి సావిత్రి ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాత జీవిత చరిత్ర లింగాష్టకం హనుమాన్ చాలీసా పారాయణలను అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు తీర్థ ప్రసాదములు అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ఉత్సవముల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా కార్యవర్గ సభ్యులు బోధినపల్లి శ్యాంప్రసాద్ తాడేపల్లి రామకృష్ణ సభ్యులు ఉదయగిరి గోపాల్ పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి సుధారాణి ఆలపాటి లక్ష్మి అధ్యక్షురాలు మామిడి సావిత్రి ప్రధాన కార్యదర్శి కొల్లూరి పద్మ కోశాధికారి కొమ్మూరి సుమన కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ ప్రధాన కార్యదర్శి జవాజీ మాధవి కోశాధికారి తమ్మన అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

### -ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ,జనవరి 20 (వార్తాప్రభ) :** కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో నెలకొన్న మౌలిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. ఆయన కాకినాడ నగరంలోని 33వ డివిజన్ పరిధిలోని బ్యాంక్‌పేట, రంగయ్య నాయుడు వీధి తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీలను ఆక్రమించి నిర్వహిస్తున్న వ్యాపార సముదాయాలను గుర్తించి,వాటిని తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే డివిజన్ లో నివసిస్తున్న ప్రజలను నేరుగా పలకరిస్తూ, శానిటేషన్ సిబ్బంది నిత్యం విధులకు హాజరవుతున్నారా, ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లో నిర్వహించిన త్రాగునీటి సాంద్రత (క్వాలిటీ) పరీక్షలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.అనంతరం సంత చెరువు సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఇన్‌చార్జి కమిషనర్ సందర్శించారు. అక్కడ అంది స్తున్న ఆహారపు రుచి, నాణ్యతపై భోజనం చేస్తున్న ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, నగరంలోని 33వ డివిజన్‌లో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించడం జరిగిందన్నారు. ప్రజలు స్థానిక నాయకులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, డీఈ ఆదినారాయణ, వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత ప్రతి పౌరుడు మార్గదర్శకులుగా నిలవాలి: ఎస్పీ బిందు మాధవ్





**కాకినాడ,జనవరి 20 (వార్తాప్రభ) :** రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా కాకినాడ ఉపరవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు.శిక్షణతో భద్రత,సాంకేతికత ద్వారా పరివర్తన అనే ముఖ్య లక్ష్య నినాదాలతో ఈ రహదారి ప్రమాదాల నివారణ,రహదారి వినియోగదారుల్లో బాధ్యతా భావం పెంపొందించడం,భద్రతా నియమాలను ఒక అలవాటుగా కాకుండా జీవన విధానంగా మార్చడమేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు.ఈ లక్ష్య సాధనలో భాగంగా కాకినాడ నగరంలో రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా రోడ్డు సేఫ్టీ వాకథాన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, యువత,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని, రహదారి భద్రతకు తమ సామాజిక బాధ్యతను చాటుకొంటున్నారు. ముఖ్యంగా ఆదిత్య కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నినాదాలు,బ్యానర్లు, ప్లకార్డుల ద్వారా రహదారి భద్రత ప్రతి పౌరుని బాధ్యత అనే సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. వాకథాన్ సందర్భంగా హెల్మెట్, సీటు బెల్టు తప్పనిసరి వినియోగం, మద్యం మత్తులో వాహనాలు నడపరాదు. అధిక వేగం ప్రాణాంతకం,ట్రాఫిక్ నియమాల కచ్చితమైన పాటన వంటి అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువతే రహదారి భద్రతకు మార్గదర్శకులుగా నిలిచి, సమాజంలో మార్పుకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ శాఖలు,విద్యా సంస్థలు, ప్రజలు సమన్వయంతో నిర్వహించిన ఈ రోడ్డు సేఫ్టీ వాకథాన్, రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడంలో కాకినాడ జిల్లాలో ఒక ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ తరహా కార్యక్రమాలు నిరంతరం కొనసాగితే రహదారి ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాలో ఇంచార్జి కలెక్టరు,జేసీ అపూర్వ భరత్,ఎస్పీ బిందు మాధవ్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, రాజశేఖర్,ఉప రవాణా కమిషనర్ కె .శ్రీధర్ , ప్రాంతీయ రవాణా అధికారి బి. మురళి కృష్ణ కాకినాడ ఆర్టీవో కార్యాలయ పరిపాలనా అధికారి యల్.పెన్సిన్ బాబు, మెడీకోవర్ హాస్పిటల్ సెంట్రల్ హెడ్ శుభకర రావు,బి.కాంతం, రోడ్డు సేఫ్టీ మెంబర్ రోడ్డు సిఫ్టీ మెడికల్ డాక్టర్ కుమారి పి. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## బాపులపాడు జ్యోతి హై స్కూల్ లో జంతు సంక్షేమ పక్షోత్సవాల కార్యక్రమం

**హనుమాన్ జంక్షన్,జనవరి 20 (వార్తాప్రభ) :** భావి భారత పౌరులు అయిన విద్యార్థుల ద్వారా జంతు సంక్షేమానికి తోడ్పాటు కల్పించాలి అనే ఉద్దేశంతో జంతు సంక్షేమ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా బాపులపాడు జ్యోతి హై స్కూల్ లో బాపులపాడు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎం ప్రమీలారాణి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ విద్యార్థులకు జంతు సంక్షేమం కొరకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా వీధి కుక్కలను దత్తత తీసుకోవడం అత్యవసర సమయాలలో వీధి జంతువులకు ప్రథమ చికిత్సను అందించడం కుక్కలకు మరియు వీధులలో తిరిగే ఆవులు మిగిలిన జంతువులకు ఆహారము మరియు నీరు మానవతా దృక్పథంతో అందచేయడం కాయలు మరియు పండ్లను ఇచ్చే పెద్ద పెద్ద వృలను నాటడం ద్వారా పక్షుల సంతతిని అభివృద్ధి చేయడానికి అవి గూళ్లు కట్టుకుంటానికి మరియు వాటికి ఆహారాన్ని అందించడానికి వీలుకలుగుతుంది అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రాణాంతకమైన రేబీస్ వ్యాధి నివారణకు తీసుకోవలసిన చర్యలు కుక్క కాటుకు గురైన వెంటనే తీసుకోవాల్సిన ప్రథమ చికిత్స టీకాలకు సంబంధించిన వివరాలు అవగాహన కల్పిం చారు. ప్రపంచం మొత్తాన్ని కబళిస్తున్న మహమ్మారి అయినటువంటి ప్లాస్టిక్ వినియోగం వలన



వాటిలో మనము వదిలేసిన ఆహార పదా ర్థాలు తినడం కోసం వాటిని పశువులు ఆహారంగా తీసుకోవడం వలన ఆ ప్లాస్టిక్ అంతా కడుపులోనికి చేరి పశువులలో అనారోగ్య సమస్యలకు దోహదమవుతుంది కావున ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గిద్దామని చేతి సంచులను వాడకం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ శ్రీమతి సుశీల రాణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

**● విశేష పూజల్లో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రలు సమర్పించిన తంగిరాల సౌమ్య**

**నందిగామ,జనవరి 20 (వార్తాప్రభ) :** మంగళవారం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శ్రీ చక్ర మందిరంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు చవట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన విశేష పూజా కార్యక్రమాలలో నేతలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.మందిరానికి చేరుకున్న తంగిరాల సౌమ్యను వేద పండితులు పూర్ణాహుతితో శాస్త్రక్తంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం తంగిరాల సౌమ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టువస్త్రలను సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ఆమె ప్రార్థించారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలు, ధార్మిక విలువలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. దేవాలయాలు ప్రజల్లో భక్తి, ఐక్యత, సంస్కారాలను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, ఆలయ కమిటీ చైర్మన్ మరియు



సభ్యులు, వేద పండితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అమ్మవారి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని భక్తులు ఆకాంక్షించారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేయడం మనందరి బాధ్యత



**నందిగామ,జనవరి 20 (వార్తాప్రభ) :** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ మరియు శ్రీ పూజిత హాస్పిటల్ నందు ప్రభుత్వం అమలు చేస్తున్న రాహ్-వీర్ చట్టం పై ఆర్‌టీఓ ఎం. పద్మావతి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌టీఓ పద్మావతి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే వచ్చే మొదటి గంట అత్యంత కీలకమైందని, ఈ సమయంలో సరైన వైద్య సహాయం అందిస్తే ప్రమాద తీవ్రతను మరియు మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ ఉన్న ఎవరైనా బాధితులను రక్షించి ఆసుపత్రికి చేర్చినట్లయితే, వారిని గుడ్ సమారిటన్ (రాహ్-వీర్) గా గుర్తించి, సహాయం చేసిన వ్యక్తికి రూ. 25,000/- నగదు పారితోషికాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయబడుతుందని తెలిపారు. అనంతరం మోటార్ వాహన తనిఖీ అధికారి ఎం. పూర్ణిమ మాట్లాడుతూ,మోటార్ వాహన చట్టం - సెక్షన్ 134ఏ ప్రకారం, రోడ్డు ప్రమాద సమాచారాన్ని ఫోన్ ద్వారా పోలీసులకు లేదా అత్యవసర సేవలకు తెలియజేసిన సందర్భంలో గానీ, క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్చిన సమయంలో గానీ, గుడ్ సమారిటన్ వ్యక్తి పేరు లేదా వ్యక్తిగత వివరాలు ఇవ్వమని పోలీసులు లేదా ఆసుపత్రి సిబ్బంది బలవంతం చేయరాదని, అలాగే అతను అక్కడి నుంచి వెంటనే వెళ్లిపోవడంపై ఎలాంటి అభ్యంతరం పెట్టరాదని స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, డాక్టర్ ఎం. శ్రీనివాస రావు, డాక్టర్ దివ్య వాణి, శ్రీ పూజిత హాస్పిటల్ వైద్యులు సిబ్బంది మరియు ఆర్టీవో కార్యాలయ సూపరింటెంట్ కకెవిఎస్సత్యనారాయణ, గవర్నమెంట్ హాస్పిటల్ ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేతినీడి తేజోమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన వేంకటేశ్వర స్వామి కళ్యాణం



**హనుమాన్ జంక్షన్,జనవరి 20 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లో ప్రసిద్ధి చెందిన శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం వేంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని హనుమాన్ జంక్షన్ కు చెందిన ప్రముఖ బిల్డర్ కేతినీడి తేజోమూర్తి,దేవీభవానీ దంపతుల ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరిగింది. ప్రతి నెలశ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణ మ త్సవాన్ని ఈ దేవాలయంలో నిర్వహిస్తారు.ఈ నెల కేతినీడి తేజోమూర్తి దంపతులు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారిని దేవాలయాన్ని ప్రత్యేక పూలతో అలంకరించారు.కళ్యాణం లోపాల్గొన్న భక్తులకు బోజన ఏర్పాటు చేశారు. ఈ కళ్యాణ మత్సవాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు నిర్వహించారు. ప్రతి నెల పెద్ద ఎత్తున జరిగే ఈ వేంకటేశ్వర కళ్యాణం నెలకొక భక్తుడు స్పాన్సర్ చేస్తూ నిర్వహింప చేస్తారని అర్చకులు చక్రావధానుల సీతారామ చార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతినీడి కుటుంబ సభ్యులతో పాటు దేవాలయ ఫౌండర్ ట్రస్టీలు కాకాని అరుణ బాబు,తవ్వా పూర్ణ చంద్రరావు తో పాటు అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీనివాసుని కళ్యాణం తిలకించి తరించారు.

## మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టండి -కె.సి హెచ్.సూరిబాబు

**● పినపాకలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మొక్కజొన్న రైతులకు అవగాహన**




**జి.కొండూరు,జనవరి 20 (వార్తాప్రభ) :** మొక్కజొన్న లో కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, వీటి నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని స్థానిక మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్. సూరి బాబు పేర్కొన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని పినపాక గ్రామంలో మొక్కజొన్న పంటలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు గురించి మంగళవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సూరిబాబు మాట్లాడుతూ కత్తెర పురుగు నివారించడానికి ఎమామిక్టిన్ బెంజోయేట్ (ప్రోక్లైన్) మందు ను ఎకరాకు 80 గ్రాములు 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోసుకోవాలని రైతులకు సూచించారు.దీనికి 5 మిల్లీలీటర్లు వేప నూనెని లీటర్ నీటి కి కలిపి పిచికారి చేసుకోలన్నారు.ఈ రబీ సీజన్లో పంటవేసిన (మొక్కజొన్న మరియు వరి) రైతు లందరూ పంట నమోదు తప్పనిసరిగా చేసుకో వాలని, దీనికి సంబందించి రైతు సేవ కేంద్రంలో పనిచేస్తున్న వి ఎ ఎ, వి హెచ్ ఎ లను సంప్రదించి పంట నమోదు పూర్తి చేసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సదస్సులో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఉగాదిలోపు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి: పవన్ కల్యాణ్

**విజయవాడ,జనవరి 20 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపే లక్ష్యంగా చేపట్టిన 'గ్రీన్ కవర్' ప్రాజెక్టును ఉగాది నుంచి అమలు చేయాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) పండుగలోపు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈ బృహత్ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలూ త్రికరణ శుద్ధిగా పాలుపంచుకోవాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో '50% గ్రీన్ కవర్' ప్రాజెక్టుపై అటవీ, పర్యావరణ శాఖలతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నాం

- శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జనవరి 20 (వార్తాప్రభ):**మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమేట్ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కొరకు 6,00,000/- ఆరు లక్షల రూపాయల అంచనా వ్యయంతో ( ఎస్ డి ఎఫ్ ఫండ్స్ నిధులతో ) నిర్మించడానికి గాను నిధుల మంజూరి కొరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరి పత్రాలను సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు పాఠశాల సిబ్బందికి పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని,ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు.అన్ని మాదాపూర్ డివిజన్ మరియు నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులుఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,బ్రిక్ శ్రీనివాస్,రాంచందర్,కావూరి అనిల్ మరియు ప్రధానోపాధ్యాయురాలు సరిత ఉపాధ్యాయులు అంజి రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,జనవరి 20 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ లోగల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత,శ్రీ లలితా దేవి,శ్రీ వాసవి నగరేశ్వర స్వామి దేవాలయం లో ఐవిఎఫ్ గ్రేటర్ హైదరాబాద్.తెలంగాణ వాసవి ఐక్యవేదిక. శేరిలింగంపల్లి ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,నాయి నేనీ చంద్రకాంత్ రావు,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,నరేందర్ బల్లా శేరిలింగంపల్లి ఆర్యవైశ్య ప్రముకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



ఎల్బీనగర్/ వార్త ప్రభ (జనవరి 20): ఇబ్రహీం పట్నంలో 78 కోట్ల అభివృద్ధి పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో రూ.18 కోట్లతో పెద్ద చెరువు కట్ట సుందరీకరణ, అలాగే అంబేద్కర్ చౌరస్తా నుంచి అక్టోపస్ వరకు హెచ్ఆర్డిసిఎల్ ద్వారా రూ.60 కోట్లతో చేపట్టిన 4 లైన్ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ పనులతో ప్రాంత అభివృద్ధి మరింత వేగం పుంజుకోనుంది.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతలో "ఇది మన హక్కు"పత్రిక!!

● హక్కులపై అవగాహన కల్పించడంలో పత్రికల పాత్ర కీలకం ● సామాన్యుడి ఆయుధం సమాచార హక్కు ● అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ

**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**సామాజిక బాధ్యతలో "ఇది మన హక్కు"పత్రిక కృషికి అభినందలు అని అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ అన్నారు. ఈ మేరకు మంగళవారం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇది మన హక్కు క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... సమాజంలో సామాన్యులకు చట్టాలపై, హక్కులపై అవగాహన కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయవచ్చని తెలిపారు. ఆ దిశగా ఇది మన హక్కు పత్రిక, ముఖ్య ప్రతినిధి వడ్లకొండ మహేందర్, వెన్నెల చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని ఆమె కొనియాడారు. పత్రికా యాజమాన్యం, ప్రతినిధులు సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మేకల అబ్బాస్ యాదవ్, పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సేవా పథంలో మరో మైలురాయి!!

● "కొండ కుమార్"కు కొండంత పదవి ● స్కావెంజర్స్, పునరావాస విజిలెన్స్ కమిటీ సభ్యునిగా ఎంపిక ● ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బాధ్యతల స్వీకరణ ● సామాజిక న్యాయమే లక్ష్యంగా అడుగులు ● జిల్లా కమిటీ సభ్యునిగా నియామకం పట్ల సర్వత్రా హర్షం




**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 20 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ సేవా రంగంలో అలాగే సామాజికాభివృద్ధిలో చురుగ్గా పాల్గొనే కొండ కుమార్ కు అరుదైన గౌరవం దక్కింది. జిల్లా స్కావెంజర్స్, రీహ్యాబిలిటేషన్ విజిలెన్స్ కమిటీ సభ్యునిగా ఆయనను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం జారీ చేసిన అధికారిక నియామక ఉత్తర్వులను కొండ కుమార్ సోమవారం సంబంధిత అధికారుల నుండి అందుకున్నారు. నియామకం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు అలాగే అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఆయనను నియమించడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన నియామక వార్త తెలియగానే సోషల్ మీడియా వేదికగా, ప్రత్యక్షంగా శుభాకాంక్షలు వెల్లువలా వచ్చి చేరుతున్నాయి. సమాజంలోని అణగారిన వర్గాల సంక్షేమం కోసం, ముఖ్యంగా స్కావెంజర్స్ పునరావాసం, వారి హక్కుల పరిరక్షణ కోసం పని చేసే ఈ కమిటీలో సభ్యునిగా కుమార్ కీలక పాత్ర పోషించనున్నారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా కుమార్ తెలియజేశారు.

# పెన్ను మార్చిన గమనం!!

● గర్వంతో సాగుతున్న పెత్తనం ● అక్షరం సాక్షిగా అహంకారానికి పట్టాభిషేకం ● కలం పట్టిన కన్నింగ్స్.... తోటి జర్నలిస్టులపై ప్లానింగ్స్ ● జత కలిసిన జాదూ కిలోమీటర్ సెంటీమీటర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 20 (వార్తాప్రభ ప్రభ ప్రతినిధి)** ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం లాంటి జర్నలిజం వృత్తిలో సహకారం, గౌరవం ఉండాలి. కానీ, ఇప్పుడు కొందరు 'కలం' కోటరీల తీరు చూస్తుంటే అది కేవలం తమ స్వలాభానికే అన్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా ఒకరు ఇద్దరి తీరు ఇప్పుడు పాత్రికేయ లోకంలో హాట్ టాపిక్ అయింది. ఒకరు 'కిలోమీటర్' పొడవున్న పెన్ను పట్టుకున్నామన్న గర్వం చూపిస్తుంటే, మరొకరు 'సెంటీమీటర్' అంచున నిలబడి ఆధిపత్యం చలాయిస్తున్నారు. వార్త రాయడంలో ఉండాల్సిన వినయం పోయి, అధికార దర్పం పెరిగింది. తోటి జర్నలిస్టులు అంటే గౌరవం లేదు, వారు రాసే వార్తలకు విలువ లేదు. "మేము చెప్పిందే వార్త.. మేము రాసిందే శాసనం" అన్నట్లుగా వారి వ్యవహారశైలి మారింది. సాటి పాత్రికేయులు తమ ముందు చేతులు కట్టుకుని నిలబడాలనే వారి నియంత ధోరణి చూసి తోటి జర్నలిస్టులు ముక్కున వేలేసుకుంటున్నారు. తమకు అన్నీ తెలుసని, తాము మాత్రమే సమాజాన్ని శాసించగలమని ఒకరి అతివిశ్వాసం. మరొకరిది క్షుద్ర రాజకీయం. నిలబడింది సెంటీమీటర్ లోతులోనే అయినా, చేసే హడావిడి మాత్రం కొండంత. వార్తల్లో నిజాయితీ కంటే, తోటి వారిని తక్కువ చేసి చూపించడమే లక్ష్యంగా వీరి ప్రస్థానం సాగుతోంది. అక్షరం అనేది సమాజ హితం కోసం వాడాలి కానీ, వ్యక్తులపై పెత్తనం చెలాయించడానికి కాదు. కానీ ఈ ఇద్దరు మహానుభావుల ముందు సాటి జర్నలిస్టులు వినయంగా నిలబడాలి, వారు చెప్పిన దానికి తల ఊపాలి. వృత్తిలో సీనియారిటీ ఉన్నా, జూనియారిటీ ఉన్నా.. మనిషిగా ఇచ్చే కనీస గౌరవం మచ్చుకైనా కనిపించడం లేదు. జర్నలిజం ముసుగులో వీరు సాగిస్తున్న ఈ 'ఏకఛత్రాధిపత్యం' తోటి కలం వీరుల మనోభావాలను దెబ్బతీస్తోంది. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు, అహంకారం ఎప్పుడూ విజయం చేకూర్చదు. ఆ నలుగురిలో ఆ ఇద్దరు తమ నియంత ధోరణిని వీడకపోతే, కాలమే వారికి సరైన సమాధానం చెబుతుంది. పాత్రికేయ వృత్తికి గౌరవం తెచ్చేలా ప్రవర్తించాలే తప్ప, తోటి వారిని చిన్నచూపు చూస్తూ తమ ఉనికిని కాపాడుకోవాలనుకోవడం వారి అజ్ఞానానికే నిదర్శనం.ఈ కథనాన్ని వివిధ ప్రాంతాల్లో, వివిధ సందర్భాల్లో జరుగుతున్న విషయాలు పరిగణనలోకి తీసుకుని వార్తాప్రభ పబ్లిష్ చేస్తున్నది.


వార్తాప్రభ


# హైదరాబాద్

## ట్రాఫిక్ రూల్స్ తుంగలో తొక్కుతున్న ఎగ్జిబిషన్ నిర్వాహకులు!!

సర్వీస్ రోడ్లే పార్కింగ్ స్థలాలు.. నరకయాతనలో వాహనదారులు

పదుల సంఖ్యలో కార్లు, వందల సంఖ్యలో బైక్స్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 20 (వార్తాప్రభ ప్రతినిధి)** స్థానిక ఎగ్జిబిషన్ నిర్వాహకుల తీరుతో సామాన్య ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భారీ లాభాలే ధ్యేయంగా ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్న నిర్వాహకులు, ట్రాఫిక్ నిబంధనలను మాత్రం గాలికి వదిలేశారు. సరైన పార్కింగ్ వసతి కల్పించకపోవడంతో సర్వీస్ రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయి ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారుతోంది. ఎగ్జిబిషన్ లోపల తగినంత పార్కింగ్ స్థలం లేకపోవడంతో, వచ్చే సందర్శకులు తమ వాహనాలను రోడ్డుపైనే నిలుపుతున్నారు. పదుల సంఖ్యలో కార్లు, వందల సంఖ్యలో టూ వీలర్లు సర్వీస్ రోడ్డును ఆక్రమించడంతో సాధారణ వాహనదారులకు దారి లేకుండా పోయింది. ముఖ్యంగా రద్దీ సమయాల్లో ట్రాఫిక్ జామ్ అవుతోంది. ట్రాఫిక్ నిబంధనలను తుంగలో తొక్కుతున్న ఎగ్జిబిషన్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్లపై పార్కింగ్?ను వెంటనే తొలగించి, సాఫీగా వాహనాల రాకపోకలు సాగేలా చూడాలని పోలీసులను, మున్సిపల్ అధికారులను కోరుతున్నారు

## మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మార్పులకు కడ్తాల్ మండలంలో కాంగ్రెస్ నిరసన.

ముఖ్య అతిథులుగా హాజరుకానున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మరియు కార్పొరేషన్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి



ఎల్బీనగర్/వార్తప్రభ (జనవరి20): బీజేపీ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చి, పేదల హక్కులకు భంగం కలిగించే మార్పులు చేయడాన్ని నిరసిస్తూ కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు (21-01-2026, బుధవారం) ఉదయం 9:30 గంటలకు పల్లెచెలుక తండా మరియు చరికొండ గ్రామాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# భావితరాల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి

● ఎందరికో విద్యాదానం... మరెందరికో స్ఫూర్తి ● తన సొంత ఖర్చుతో విద్యా వాలంటీర్ల ఏర్పాటు ● నిరుపేద విద్యార్థుల కోసం తన నెల జీతంలోని 40 శాతాన్ని ఖర్చు చేస్తున్న ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి ● విద్యా వాలంటీర్లకు జీతం ఇచ్చి బోధన చేయిస్తున్న వైనం ● ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ, సాక్స్ పంపిణీ ● విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి చిత్రలేఖనం పోటీలు ఏర్పాటు ● యువతను ప్రోత్సహించేందుకు క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్లు ● ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ








**కూకట్ పల్లి, జనవరి20(వార్తాప్రభ):**నిత్యం దోచుకుని దాచుకునే సమాజంలో మనం జీవనం సాగిస్తున్నాము. ఎవరు ఏమైపోయినా ఫర్వాలేదు... నేను నా కుటుంబం బాగుంటే చాలు అనే స్థితికి మనిషి దిగజారాడు. తనకు వస్తున్న సంపాదన సరిపోవడం లేదని, అధిక సంపాదన కోసం అడ్డదారులు తొక్కుతున్న సమాజం మనది. అక్రమ సంపాదన కోసం చేస్తున్న వ్యాపారంలో కొందరు కల్తీని ప్రోత్సహిస్తుంటే... మరికొందరు చేస్తున్న ఉద్యోగంలో అవినీతికి పాల్పడుతున్నారు. ఇలాంటి ప్రస్తుత సమయంలో సమాజం గురించి, సమాజంలోని నిరుపేదల గురించి ఆలోచించే మహానుభావులు కనిపించడం కష్టమే. కానీ ఓ సాఫ్ట్ వేర్ ఇంజనీరు సమాజంలోని నిరుపేద విద్యార్థుల కోసం తన నెల సంపాదనలోని 40 శాతాన్ని ఖర్చు చేస్తూ పేద విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకం కాకుండా తన వంతు సహాయం చేస్తున్నారు. తన సంపాదనలో ఎంత వెనకేసుకుందాం అనే ఆలోచన కాకుండా... సమాజానికి తానేం చేయగలను. అనే ఆలోచనకు పదునుపెడుతున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగి నర్వ పవన్ గురించి ప్రత్యేక కథనం. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండడంతో నిరుపేద విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి తన వంతుగా పేద విద్యార్థుల కోసం ఏదైనా చేయాలనే దృఢ సంకల్పంతో కార్యాచరణను సిద్ధం చేసుకున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి కాలనీలో నివాసం ఉండే నర్వ పవన్ తన డివిజన్, నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చాలాచోట్ల విద్యార్థులకు విద్యాబోధన చేయడానికి ఉపాధ్యాయులే లేరని, కొన్ని పాఠశాలలో ఒకరు ఇద్దరు ఉపాధ్యాయులతోనే పాఠశాలను నిర్వహిస్తున్నట్లు గమనించారు. దీంతో అక్కడి ప్రధానచార్యులతో మాట్లాడి తన సొంత ఖర్చులతో విద్యా వాలంటీర్లను నియమించడానికి సిద్ధమయ్యారు. ఇదే సమస్యతో కొట్టుమిట్టాడుతున్న మరో రెండు పాఠశాలలను గుర్తించి మొత్తం మూడు పాఠశాలలకు విద్య వాలంటీర్లను నియమించి, గత రెండు సంవత్సరాల నుండి ప్రతినెల విద్యా వాలంటీర్లకు జీతం అందజేస్తూ, విద్యార్థులకు విద్యాదానం చేస్తున్నారు. అంతేకాకుండా పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు సౌకర్యం కోసం వాటర్ ఫిల్టర్ లకు, మరమ్మతులకు,మరుగుదొడ్లకు మరమ్మతులకు తన వంతు సహాయం అందజేసినట్లు తెలుస్తుంది.

**పేద విద్యార్థుల కోసం ఉచిత ట్యూషన్ ఏర్పాటు** పాఠశాల ముగిసిన అనంతరం ట్యూషన్ ఫీజులకు డబ్బులు పెట్టుకోలేని నిరుపేద విద్యార్థుల కోసం గత రెండు సంవత్సరాలుగా ఉచితంగా ట్యూషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ట్యూషన్ నిర్వహణలో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించి, పేద విద్యార్థులకు విద్యా దానం చేస్తున్నట్లు తెలుస్తుంది.

**చిన్నారుల్లోని సృజనాత్మకతను వెలికితీయడానికి చిత్రలేఖనం పోటీలు** కెపిహెచ్ బి కాలనీ పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ప్రతి సంవత్సరం స్వచ్ఛ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగి చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నారు. చిన్నారుల్లో ఆలోచన పరిజ్ఞానాన్ని పెంపొందించాలనే అతని ఆలోచనకు మంచి స్పందన కనిపించడంతో ప్రతి సంవత్సరం చిన్నారుల కోసం చిత్రలేఖనం పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది.

**క్రీడలను ప్రోత్సహించేందుకు క్రికెట్ వాలీబాల్ టోర్నమెంట్లు** విద్యార్థుల్లో, యువకుల్లో క్రీడా స్ఫూర్తిని నింపాలని లక్ష్యంతో గత రెండు సంవత్సరాల నుండి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్స్ నిర్వహిస్తూ విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నారు. గత సంవత్సరం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో 25 క్రికెట్ టీమ్స్ పాల్గొనగా, వాలీబాల్ టోర్నమెంట్ లో 30 టీమ్స్ పాల్గొని నిర్వాహకులను మరింత ఉత్సాహపరిచిన తెలిసింది. దీంతో ప్రతి సంవత్సరం ఈ టోర్నమెంట్లను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా షూ సాక్స్ పంపిణీ** కెపిహెచ్ బి కాలనీ లోని పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు తన సొంత ఖర్చులతో షూ, సాక్స్ అందజేస్తున్నారు. కెపిహెచ్ బి కాలనీ మూడవ ఫేస్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి కలిగించాలనే లక్ష్యంతో క్రీడ సామాగ్రిని అందజేసినట్లు తెలిసింది. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలతో కాలం వెళ్ళదీస్తున్న నిరుపేద విద్యార్థులకు ఇలాంటి సమాజ సేవకులు ముందుకు వచ్చి తమ వంతు సహాయంగా చేయడం అభినందనీయం. సమాజంలోని మరి కొంత మంది సంఘ సేవకులు పేద విద్యార్థుల విద్యా బోధనకు కృషి చేస్తే భవిష్యత్తులో ఈ పేద విద్యార్థులే ఉన్నత శిఖరాలను చేరుకుంటారనడంలో ఏలాంటి సందేహం లేదు.

# ఎడిటోరియల్

## ఇప్పుడు ఎన్నికలు పెడితే ఏపీలో గెలిచేది ఆ పార్టీనా ?

రాజకీయ పార్టీలకు ఆత్మ విశ్వాసం ఉండాలి, క్యాడర్ కి నైతిక స్థైర్యం కలిగించాలి. కానీ అదే సమయంలో ఆ ధీమా కాస్తా అతి ధీమాగా మారకూడదు, వైసీపీ విషయం తీసుకుంటే అదే ఎక్కువగా కనిపిస్తుంది. వైసీపీ 2024 లో వై నాట్ 175 అని ఎన్నికలకు వెళ్ళిన సంగతి తెలిసిందే. కచ్చితంగా తామే అధికారంలోకి వస్తామని అధినేత జగన్ నుంచి అంతా పూర్తి విశ్వాసంతో ఉన్నారు. దాంతో అదే నిజం అవుతుందని చాలా మంది అనుకున్నారు. కానీ ఓట్ల లెక్కింపు మొదలు కాగానే సీన్ రివర్స్ అయింది. వైసీపీకి ఏకంగా 11 సీట్లు దక్కి దారుణమైన పరాజయం లభించింది. ఇదంతా ఆ పార్టీ అతి విశ్వాసంతో చేసుకున్నదే అని అంటారు. సరైన విధంగా చెక్ చేసుకోకుండా అంతా తామే అని ఫీల్ గుడ్ అనుకుంటూ ముందుకు సాగిందని విమర్శలు వచ్చాయి. ఇక వైసీపీ ఓటమి తరువాత విపక్షంలోకి వచ్చింది. ఆ పార్టీ అసెంబ్లీకి వెళ్లడం లేదు, అధినాయకత్వం కూడా పెద్దగా జనంలోకి రావడం లేదు, పార్టీ నేతలు చాలా మంది తమ నియోజకవర్గాలలో లేరని పర్సనల్ గా వర్క్ చేసుకుంటూ వ్యాపారాలు చూసుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. మరి ఇరవై నెలలు ఇంతలోనే గడచాయి. అధికార పక్షం మీద ఏ మేరకు వ్యతిరేకత వచ్చిందో తెలియదు కానీ ప్రతిపక్షం మీద కూడా యాంటీ ఇంకెంబెన్సీ ఉంటుందని వైసీపీ నేతలు మరచిపోతున్నారా అన్నదే చర్చకు వస్తోంది ఇక ఈ మధ్య కొత్తగా వైసీపీ నేతలు మాట్లాడుతున్నది ఏంటి అంటే 2029లో అధికారంలోకి వచ్చేది తామే అని. ఇది సంక్రాంతి సంబరాల సాక్షిగా పాట రూపంలో తన డ్యాన్స్ రూపంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు చెబితే మరో మాజీ మంత్రి పేర్ని నాని కూడా అదే అంటున్నారు. 2029లో వైసీపీ గెలుస్తుందని స్ట్రాంగ్ స్టేట్మెంట్ ఇస్తున్నారు. కడపకు చెందిన మాజీ ఎమ్మెల్సీ సతీష్ రెడ్డి ఇదే అంటున్నారు. ఏపీలో కూటమి పాలన బాగులేదని జగన్ ని దూరం చేసుకుని తాము ఎంతగానో ఇబ్బంది పడుతున్నామని జనాలు అనుకుంటున్నారని ఈ మేరకు ఇండికేషన్స్ కూడా తమకు ఉన్నాయని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెట్టినా గెలిచేది తామే అని కూడా వారు బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. రాజకీయ పార్టీలు నిరంతరం ప్రజలలో ఉండాలి, ప్రజా సమస్యల మీద పోరాడాలి. అదే సమయంలో జనాల నాడి కూడా పట్టుకోవాలి. వైసీపీ విషయం తీసుకుంటే టీడీపీ కూటమికి తామే ఆల్టర్నేషన్ కాబట్టి అధికారంలోకి వచ్చేసినట్లే అని భావిస్తోంది అని అంటున్నారు. దానికి మరో లెక్క కూడా వేసుకుంటోంది అని చెబుతున్నారు 2014లో టీడీపీ గెలిచిందని, 2019లో వైసీపీ వచ్చిందని, 2024లో టీడీపీకి చాన్స్ ఇచ్చారని తిరిగి 2029లో వైసీపీకే పక్కా చాన్స్ అన్నది వైసీపీ లెక్కగా ఉంది. అంటే ఏపీ జనాలు తడవకోసారి అధికార మార్పిడి చేస్తున్నారు కాబట్టి ఈసారి తాంబూలం తమకే దక్కుతుందని అంటున్నారు. అయితే అన్ని వేళలూ ఒక్కలా ఉండవు, అన్ని తీర్పులూ ఒకే మాదిరిగా ఉండవని కూడా అంటున్నారు దీనికి కాస్తా వెనక్కి వెళ్తే ఉమ్మడి ఏపీలో 1985లో టీడీపీ గెలిచింది, 1989లో కాంగ్రెస్ గెలిచింది, 1994లో టీడీపీ మరోసారి గెలిచింది, దాంతో 1999లో కచ్చితంగా కాంగ్రెస్ గెలిచి తీరుతుందని అప్పటి కాంగ్రెస్ పెద్దలు అన్నీ సిద్ధం చేసుకున్నారు. తమ ఇళ్ళకు సున్నాలు కొట్టించేసుకున్నారు. ఇక తమదే పవర్ అని కూడా ధీమాగా ఉన్నారు. కానీ రిజల్ట్స్ చూస్తే టీడీపీకే రెండోసారి చాన్స్ ఏపీ ప్రజలు ఇచ్చారు. అలా గతంలో ఉదాహరణలు ఉన్నాయి. పైగా 2019 లెక్కలు 2029 నాటికి సూట్ కావని అంటున్నారు. వైసీపీ పాలన టీడీపీ పాలన బేరీజు వేసుకుని మరీ జనాలు తీర్పు ఇస్తారని అంటున్నారు. అలాగే అభివృద్ధి కూడా మరోసారి ముఖ్య పాత్ర పోషిస్తుందని అదే విధంగా పొత్తులు ఎత్తులు రాజకీయ వ్యూహాలూ కూడా కీలకమని అంటున్నారు. వీటిని పక్కన పెట్టి గెలిచేది మేమే అని ముందే కాడె వదిలేస్తే వైసీపీకి ఇబ్బందులు వస్తాయని హితైషుల నుంచి సూచనలూ వస్తున్నాయని అంటున్నారు.

## జింకు లోపాలకి జింకు స్ప్రే చేయండి

**ఛాంపియన్ ఫార్మర్స్ పొలాలు పరిశీలన చేసిన..ఏఓ హిమబిందు**



**చేజర్ల జనవరి 20 (వార్తాప్రభ)** మండలంలోని నాగులవెల్లటూరు పాదేరు రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హిమబిందు మాట్లాడుతూ చాంపియన్ ఫార్మర్ రైతుల వరి పొలాలను పరిశీలించడం జరిగిందని వారి పొలాలలో జింకు లోపాలను గుర్తించడం జరిగిందని కావున జింకు స్ప్రే చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా రైతులు అందరూ పోర్టల్ లో రిజిస్టర్ కాని వాళ్ళ పేర్లు రైతు సేవా కేంద్రం వారిగా వచ్చి ఉన్నాయి. వాళ్ళు వెంటనే ఆ రైతు సేవ కేంద్రంలో ఏపిఎఫచవతీచర్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు సాగు చేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వివిఎలు శ్రీను హాజరతయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రబోధ గీతిమాల



ఆశయాల సాధనలో
అడ్డంకులు మామూలే!
అపజయాల బాటలో
ఉండును గుణపాఠాలే
ఆటుపోట్లు జీవితమే
అవనిలో ఎవరిదైనా
మితిమీరిన కోరికలే
అశాంతికి కారణమే
బ్రతుకులోన హద్దులే
ఎంతైనా అవసరమే

చిన్నారుల సుద్దులే
అమృతంబుతో సమమే
వెలుగుతున్న దివ్వెలే
పరిమళించు పువ్వులే
చూడంగా ఇంతులే
వారు లేక ఇడుములే

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు, ఎమ్మిగనూరు, సెల్: 9966414580

# అధికారం కోల్పోయామని జీర్ణించుకోలేక పోతున్న వైసీపీ నాయకులు

- అలజడులు సృష్టించి ఆకాశంపై ఉమ్మి వేస్తే తిరిగి తనపై పడుతుందన్న సామెత మర్చి పోతున్న వైసీపీ నాయకులు
- ప్రతిపక్షాలు హత్య రాజకీయాలు కుట్రలు పరాకాష్ట చేరుతున్నాయి
- రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అభివృద్ధి మరియు సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ



**విజయవాడ పశ్చిమ జనవరి 20** వార్తా ప్రభ ప్రతినిధియన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ఆనందోత్సహాల మధ్య జరుపుకుంటుంటే వైసీపీ నేతలు మాత్రం ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టి ప్రజలను భయభ్రాంతుల్ని చేసేందుకు హత్యా పాల్పడ్డారని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కమ్మారి పార్వతమ్మ అన్నారు. తుని నియోజకవర్గం కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, బీసీ నేత లాలం బంగారయ్యను వైసీపీ నేతలు అతి కిరాతకంగా హతమార్చారు. అధికారం కోల్పోయామని జీర్ణించుకోలేక అలజడులు సృష్టించే వైసీపీ నాయకుల కుట్రలు పరాకాష్ట కి చేరాయని ఆమె దుయ్యబట్టారు. తమ ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు అలాగే తమ యువ నాయకులు లోకేష్ బాబు అమరావతిలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ ప్రపంచంలో ఉన్న దిగ్గజ కంపెనీలన్నీ ఏపీ వైపు చూస్తుంటే పనికిమాలిన డైలాగ్స్ రప్పా రప్పా అంటూ పిలుపునిచ్చి, దాడులకు మరియు కుట్రలకు ప్రోత్సాహం ఇస్తున్న జగన్ మోహన్ రెడ్డి పార్టీ నాయకుల కుట్ర, బడుగు, బలహీన వర్గాలపై వైసీపీ నేతలు దమనకాండకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైసీపీ నేతలకు బీసీలంటే గిట్టదు, అంచలంచెలుగా ఎదిగి గుర్తింపు తెచ్చుకుంటున్న బీసీ నేతలను అణచివేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైసీపీ నేతలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటోంది తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టేదిలేదు, వైసీపీ హయాంలో జగన్ అండతో వైసీపీ నేతలు బీసీలపై దమనకాండకు పాల్పడ్డారు.. ఇప్పుడు కూడా అదే ధోరణితో వ్యవహరిస్తున్నారు, వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజ్యాంగం ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్లలో కోత పెట్టడం వల్ల 16,800 బీసీ ప్రతినిధులు రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరమయ్యారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ. లక్ష కోట్లు దారిమళ్లించారు, ఆదరణ రద్దు చేశారు, బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసి ఇప్పుడు బీసీలపై వేధింపులకు పాల్పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మా యువ నాయకులు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదా అని గొల్లపూడి బీసీ భవన్ నందు ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో స్పందించిన కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ ఈ సమావేశంలో తెలుగు యువత పశ్చిమ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కుపిలి నాగ బాబు, విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ రాజకీయ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ బ్రహ్మశ్రీ ధనాలకోట శోభన్ బాబు విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సుతారి రాఘవేంద్ర కర్నూల్ పట్టణ 37వ వార్డు ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ అధ్యక్షులు ఆరికట్ల గోవర్ధన శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ కృషితో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పార్కు సిబ్బందికి బట్టలు, కొబ్బరి నూనె, సబ్బులు.

**వి ఎమ్ సీ కమిషనర్ కి ధన్యవాదాలు**



**విజయవాడ పశ్చిమ జనవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న ఆప్కాస్ పార్కు సిబ్బందికి, ప్రజా ఆరోగ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ఇస్తున్న మాదిరిగా బట్టలు, కొబ్బరి నూనె, సబ్బులు అందించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ, మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఆధ్వర్యంలో పలుమార్లు మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర ని పలుమార్లు కోరగా సానుకూలంగా స్పందించిన కమిషనర్ సుమారు 220 మంది కార్మికులకు, రరూ 17,,50000/- విలువ గల బట్టలు, కొబ్బరి నూనె,, సబ్బులు మంజూరు చేయటం జరిగింది. తెలుగుదేశం ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి ద్వారా నగరపాలక సంస్థ కౌన్సిల్లో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదింప చేయటం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మంగళవారం ఉదయం రాజీవ్ గాంధీ పార్కులో కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. బిల్లు ప్రవేశపెట్టి న దగ్గర నుండి కార్మికులకు బట్టలు చేతికి అన్యాంతవరకు కూడా ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్ మినిస్టియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ధారా రాంబాబు, తదితరులు కృషి చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నగర వ్యాపితంగా ఉన్న పార్కులలో సుమారు 220 మంది సిబ్బంది పనిచేస్తున్నారని, ప్రతి సంవత్సరం ప్రజా ఆరోగ్య విభాగంలో పనిచేస్తున్నఆప్కాస్ వర్కర్లకు ఇస్తున్న మాదిరిగా పార్కులలో పనిచేస్తున్న సిబ్బందికి కూడా రెండు జతల బట్టలు, కొబ్బరి నూనె, సబ్బులు అందించాలని పలుమార్లు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినానంతరం సానుకూలంగా స్పందించటం హర్షనీయమని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా విజయవాడ నగరంలో పార్కు కార్మికులకు ఈ విధంగా బట్టలు అందించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పార్కు కార్మికులు యూనియన్ కృతజ్ఞతలు తెలిపారు.

# లోక కళ్యాణార్థం శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణం

**శ్రీ వాసవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీమంత్రి వెలంపల్లి**





**విజయవాడ పశ్చిమ జనవరి 20: (వార్తా ప్రభ ప్రతినిధి)**లోక కళ్యాణార్థం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆత్మార్పణ చేయడం జరిగిందని మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. మంగళవారం పాతబస్తీలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం (కొత్త గుళ్ళు) లో ఆర్యవైశ్య నాయకులు కొనకళ్ళ విద్యాధరరావు ఆధ్వర్యంలో శ్రీవాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు శ్రీ వాసవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన వెలంపల్లికి ఆర్యవైశ్య నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం వెలంపల్లి మీడియాతో మాట్లాడుతూ యావత్ తెలుగు ప్రజలు శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ పర్వదిన వేడుకల్లో పాల్గొంటున్నారని చెప్పారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల్లో మహిళల సామూహిక కుంకుమార్చనలు, హోమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యుల పట్ల దారుణంగా వ్యవహరిస్తుందని, కూటమి ప్రభుత్వ దారుణాల నుంచి ఆర్యవైశ్యులను కాపాడాలని కోరుతూ శ్రీ వాసవి అమ్మవారికి పూజలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆర్యవైశ్యులను కూటమి నాయకులు దారుణంగా వేధిస్తున్నారని వెలంపల్లి విమర్శించారు. పెనుగొండను వాసవి పెనుగొండ గా పేరు మార్చడంతో రాష్ట్ర ప్రభుత్వం సరిపెట్టడం సరికాదని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు ఆమెకు పట్టు వస్త్రాలు సమర్పించలేదని ప్రశ్నించారు. ఆర్యవైశ్యులు అంటే ముఖ్యమంత్రికి, కూటమి నాయకులకు చిన్న చూపని విమర్శించారు. అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహానికి ప్రభుత్వపరంగా ఖర్చు పెడుతున్నారని, అయితే ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు మాత్రం చందాలు వేసుకోవాలని చెప్పడం దారుణమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చందాల పేరుతో ఆర్యవైశ్యులను కూటమి నాయకులు దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నక్ష రీసర్వే పనులు వేగవంతం చేయండి

**ప్రజా పిర్యాదులు సంతృప్తికర స్థాయిలో పరిష్కరించండి ::కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి జనవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి):** నక్ష (రీసర్వే) పనులు వేగవంతం చేయాలని, ప్రజా పిర్యాదులను సంతృప్తికర స్థాయిలో పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నక్ష (రీసర్వే) కార్యక్రమం, ప్రజా పిర్యాదుల పరిష్కారం, అభివృద్ధి పనుల పురోగతిపై నగరపాలక సంస్థ కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులు, సచివాలయ కార్యదర్శులతో కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల, ప్రభుత్వ ఆస్తుల యొక్క ఖచ్చితమైన హద్దులు ఏర్పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా న అనే కార్యక్రమం ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన ప్రాంతాల్లో రీసర్వే పూర్తి చేశారని తెలిపారు. అదేవిధంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆస్తుల యొక్క సర్వే, వాటి యొక్క సరిహద్దులు నిర్ణయించేటటువంటి ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే తగు శిక్షణ ఇచ్చి, పరికరాలు సమకూర్చినా ఎందుకు ఆలస్యం అవుతోందని ప్రశ్నించారు. ఈ రీసర్వే కి ప్రజలందరూ కూడా సహకరించి, వారి ఆస్తులకు ఉన్నటువంటి సరిహద్దులు, అదేవిధంగా మీ ఆస్తులకు ఉన్నటువంటి సరిహద్దు వివాదాలు ఏమైనా ఉన్నట్లయితే వాటన్నిటినీ శాశ్వతంగా పరిష్కరించేందుకు ఇదొక మంచి అవకాశమని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ఏవైనా పరిస్కారం కానివి ఉంటే పిర్యాదుదారులను కలసి వివరించాలని తెలిపారు. పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయా వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు, సిబ్బంది పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని అన్నారు. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. బి.పి.ఎస్., ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు త్వరగా పూర్తి చేయాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, లేని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరపాలక సంస్థకు రావాల్సిన పన్నులను వసూలు చేయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. సర్వే కొరకు సచివాలయ సిబ్బంది వచ్చినప్పుడు వారికి సంబంధించిన ఆస్తుల డాక్యుమెంట్ల నకళ్లు ఇచ్చి సహకరించడం ద్వారా ఖచ్చితమైన ఆస్తుల రికార్డుల నమోదు ప్రక్రియ పూర్తవుతుందని, కాబట్టి అందరూ సహకరించాలని తెలిపారు.

## నిత్యాన్నదాన ట్రస్ట్ కి విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ జనవరి 20 వార్తా ప్రభ ప్రతినిధి** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, ఇంద్రకీలాద్రి (విజయవాడ) అన్నదాన పథకానికి వైఎసచవతీచర్ కడప జిల్లా, రుకాపండ్లపల్లికి చెందిన తాటిగుట్ల నరసింహారెడ్డి, జ్యోతి దంపతులు రూ. 1,11,116/- విరాళాన్ని అందజేశారు. ఈ విరాళానికి సంబంధించిన రశీదును ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ కి వారు నేరుగా అందజేశారు.

## వైభవంగా శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**శ్రీ వాసవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చనలు**





**విజయవాడ పశ్చిమ జనవరి 20:(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ పర్వదిన మహోత్సవ వేడుకలు పశ్చిమ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. మంగళవారం శ్రీ వాసవి ఫౌండేషన్, విజయవాడ అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం, అవోపా కృష్ణ మహిళా విభాగం, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ విజయవాడ గ్రేటర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో పాతబస్తీ పూజారి వారి వీధిలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆర్యవైశ్య కళ్యాణ మందిరంలో శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వి.వి.కె. నరసింహారావు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ పర్వదిన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పెనుగొండను వాసవి పెనుగొండ గా రాష్ట్ర ప్రభుత్వం మార్చడం పట్ల అభినందనలు తెలియజేశారు. అలాగే పెనుగొండ శ్రీ వాసవి అమ్మవారి దేవస్థానాన్ని ఆర్యవైశ్యులకు అప్పగిస్తే మరింత అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. కాగా శ్రీ వాసవి అమ్మ వారి ఆత్మార్పణ పర్వదినం సందర్భంగా పవిత్ర కృష్ణానది దుర్గా ఘాట్ నుండి 102 కన్యలతో కలశాల ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అభిషేకాలు, 1200 మంది మహిళలతో సామూహిక కుంకుమార్చన, గణపతి హోమం కార్యక్రమాలతోపాటు శ్రీ వాసవి మాత విశ్వరూప సందర్శనం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం 6000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ, వస్త్రలత అధ్యక్షులు ఓలేటి జగన్, మాజీ కార్పొరేటర్ నూకల నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు జాలాది వెంకటేశ్వరరావు, కేఎల్ వి. సతీష్, డోగిపర్తి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక నివారణ చర్యలు పై అవగాహన



**విజయవాడ పశ్చిమ జనవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఆర్ ఎఫ్ ఓ మాల్యాద్రి మంగళవారం ఉదయం బబురి గ్రౌండ్స్ లో జరుగుతున్న విజయవాడ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్, సితార జంక్షన్ విద్యార్థర పురం లో జరుగుతున్న వైష్ణవి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ను క్షేత్రస్థాయిలో సిబంది తో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరచవతీతీచసచవతీచ మాల్యాద్రి మాట్లాడుతూ బబ్బురి గ్రౌండ్స్ లో జరుగుతున్న విజయవాడ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ లో అగ్నిమాపక నివారణ చర్యలు ఉన్నాయా లేవా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారని, ఎగ్జిబిషన్లో స్టాల్స్ పెట్టిన వారు, స్టాల్స్ లో వంట చేసే సామాగ్రి కానీ, అగ్ని ప్రమాదాలకు కారణం అయ్యే ఎటువంటి పరికరాలు ఉంచరాదనీ, అవి పెట్టడం వలన అగ్ని ప్రమాదం జరిగితే, స్టాల్స్ అన్నిటికీ అగ్ని ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారికి అవగాహన కలిపించారని అన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ స్టాల్స్ లో అగ్ని ప్రమాదానికి గురయ్యే పరికరాలు కనిపించినచో వెంటనే ఎగ్జిబిషన్ నే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రజల క్షేమం కోసం వీఎంసి ఫైర్ సిబ్బంది ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి, నిర్వాహకులు అగ్ని ప్రమాద నిరోధక చర్యలు ఖచ్చితంగా పాటిస్తున్నారా లేదా అని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అధికారులతో సమావేశం.

**మచిలీపట్నం జనవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా తొలకరి వర్షాలు రాక మునుపే విత్తనపు బంతుల (సీడ్ బాల్స్) వెదజల్లే కార్యక్రమాన్ని( పీఎండిఎస్ )జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ అధికారులు, అభ్యుదయ రైతులతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వనరులను వినియోగించుకొని వ్యవసాయం చేస్తే సుస్థిరంగా ఉంటుందని, రైతులు ఆ దిశగా దృష్టి సారించాలన్నారు. ఇందుకోసం వ్యవసాయ అధికారులు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అన్ని విధాల శిక్షణ ఇచ్చి సంపూర్ణ అవగాహన కలిగించాలన్నారు. ప్రకృతి వ్యవసాయంతో పంట ఉత్పత్తులు నాణ్యతతో పాటు అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఇందులో భాగంగా తొలకరి వర్షాలు కురవక మునుపే 32 రకాల పంటల విత్తనాలతో బంతులను ( సీడ్ బాల్స్) తయారు చేసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆ సీడ్ బాల్స్ ను వచ్చే ఏప్రిల్ మాసంలో పంట పొలాల్లో వెదజల్లాల్సి ఉంటుందన్నారు. దీంతో ఒకే పొలంలో వివిధ రకాల పంటల



ఉత్పత్తులు సంవత్సరం పొడుగునా చేతికి అంది వస్తాయన్నారు ఇంకా రెండు నెలల సమయం ఉన్నందున ముందు నుంచే ప్రణాళిక సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ రైతుల సహకారం కూడా తీసుకొని వారి ఆధ్వర్యంలోనే వారి అనుభవాలను ఇతర రైతులతో పంచుకుంటూ శిక్షణా తరగతులు సమావేశాలు నిర్వహించాలన్నారు. శిక్షణ పొందని గ్రామాల్లోని రైతులకు పక్కనున్న శిక్షణ పొందిన గ్రామాలకు అనుసంధానం చేయాలన్నారు.ముందు నుంచే రైతులకు అవగాహన కలిగించడం వలన తొలకరి వర్షాల సమయంలో మంచి ఫలితాలు సాధించవచ్చున్నారు. డ్రోన్ ద్వారా సీడ్ బాల్స్ వెదజల్లితే వేగంగాను, సమానంగాను నేలపై పడతాయని ఆ దిశగా డ్రోన్ ను సిద్ధం చేయాలన్నారు. ప్రధానంగా విత్తనపు బంతులు సీడ్ బాల్స్ తయారీ ముమ్మరం చేయాలన్నారు. బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో ప్రయోగాత్మకంగా విత్తనపు బంతులును వినియోగించాలని సూచించారు. వచ్చే ఫిబ్రవరి నెల 13వ తేదీన సమావేశం నిర్వహిస్తామన్నారు ఆలోగా ప్రయోగాత్మకంగా చేపట్టిన ప్రదేశంలో మొలకెత్తిన పంట ఉత్పత్తులను గమనించవచ్చున్నారు. గ్రామాల్లో వ్యవసాయ సహాయకులను అప్రమత్తం చేసి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సరపు డైరీని, క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, ఘంటసాల కెవికె సమన్వయకర్త డాక్టర్ సుధారాణి, వ్యవసాయ సహాయ సంచాలకులు మనిధర్, పార్ధసారథి, సునీల్, కవిత, రమాదేవి, స్వర్ణలత, కిరణ్, శైలజ పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయ సేవాదళ్ మెరుగైన కృషి చేస్తుంది

**- డిపిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు డి శ్రీను**



**పెనుగంచిప్రోలు, జనవరి 20( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో మరియు మండలంలోని కొన్ని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు స్టడీ మెటీరియల్ ప్రధానోపాధ్యాయుడు నక్కా బాబురావు చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వెనుకబడిన పిల్లలను గుర్తించి వారితో సులభశైలిలో ఉండే సమాధానాలను చదివించాలని డి పి ఆర్ టీ యు. రాష్ట్ర అధ్యక్షులు డి శ్రీను పేర్కొన్నారు.దాతల సహకారంతో ఉపాధ్యాయ సేవాదళ్ చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని హెచ్ ఎం నక్కా బాబూరావు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులు ముక్కా సత్యనారాయణ, వేగినేటి వెంకటరమణ, బాణావతు రామ్మూర్తి, రాఘవరావు, వెంకటేశ్వరరావు, నల్లూరి పద్మ, పి ఉష, స్వర్ణలత, వాణి, ప్రమీల, స్వాతి శిల్ప, త్రివేణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవ వేడుకలు



**తిరుపతి :జనవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి విశిష్టత గురించి ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఎస్వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఎస్.ఎన్ మూర్తి అమ్మవారికి పూలమాలవేసి నివాళులర్పించినారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్మోహన్ ఫోరెన్సిక్ విభాగ ప్రొఫెసర్ మాట్లాడుతూ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆర్యవైశ్య (కోమటి) కుల ఆరాధ్య దేవత. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో తిరుపతి జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు మాట్లాడుతూ అధర్మాన్ని ఎదిరించి, సత్యాన్ని నిలబెట్టిన దేవతగా ప్రసిద్ధి.కన్యకా రూపం ఆమె బ్రహ్మచారిణిగా, కన్యకా స్వరూపంలో ఆరాధించబడుతుంది.ఇది పవిత్రత, నియమం, ఆత్మశక్తిని సూచిస్తుంది.అగ్ని ప్రవేశ మహత్యంపౌరాణిక కథనం ప్రకారం, అన్యాయాన్ని తట్టుకోలేక వాసవి దేవి తన అనుచరులతో కలిసి అగ్నిలో ప్రవేశించింది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏటుకూరి గిరిబాబు మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు త్యాగం ఆమెను మహాశక్తిగా నిలిపిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల అనాటమీ విభాగ ఆచార్యులు, డాక్టర్ జగదీష్ బాబు, ఆఫీస్ సూపరిటెండెంట్ రేణుక, ఎస్వీ వైద్య కళాశాల ఆఫీస్ సిబ్బంది, మరియు పిఆర్ఓ వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో అలెక్జండర్ వారసులా...?

**విక్రమార్కుడు అనుచరులా**



**విజయవాడ పశ్చిమ జనవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో ట్రాఫిక్ పోలీసులు అలెక్జండర్ వారసులా విక్రమార్కుడు అనుచరులా అన్న చందంగా పదే పదే స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్న పోలీసులు స్థానికుల్లో మార్పు తేలేక పోతున్నారు. సముద్రాన్ని ఏతమేసి తోడి నీటిని ఖాళీ చేయడమనే ప్రయత్నం ఎంత వ్యర్థమో పాతబస్తీలో ట్రాఫిక్ ని నియంత్రణ చర్యలు కూడా అంతే వ్యర్థం అనే విషయాన్ని వారు మర్చిపోతే ఇదిగో ఇలానే ఉంటుంది. పోలీసులను చూసి తట్టా బట్టా సర్దడం వారి వెనుకే వాటిని యధావిధిగా రోడ్లు అక్రమంగా ఆక్రమించడం జరుగుతుంది.ఆ క్రమంలో మంగళవారంఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తర్వుల ప్రకారం, ట్రాఫిక్ డిసిపి శ్రీమతి షేక్ పర్వీన్ బేగం సూచన మేరకు వన్ ట్రాఫిక్ ఏసిపి రామ చంద్రరావు ఆదేశాల మేరకు, వన్ ట్రాఫిక్ సెక్టర్ 1 సిఐ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ట్రాక్టకల్ అర్భర్భనిజం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కాళేశ్వర మార్కెట్ నుండి భవనారాయణ వీధి వరకు మరియు చిట్టూరు కాంప్లెక్స్ నుండి బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వరకు ద్విచక్ర వాహనదారులకు,ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్న ఉన్న వివిధ రకాలైన షాపుల వస్తువులను తొలగించి, సదరు షాప్ ల యజమానులను పిలిచి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించారు.అలాగే రోడ్డుమీద అడ్డదిడ్డంగా పెట్టి విక్రయిస్తున్న వివిధ రకమైన వస్తువులను తొలగించడం అయినది. మీరు ఇదేవిధంగా ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తూ మీ యొక్క తిరు మార్చుకోకుండా ఉండిన యెడల ట్రాఫిక్ పరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ సెక్టర్ 1 ఎస్ఐ ఓంకార్ , ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి టిడిపి లక్ష్యం- అరాచకం వైసీపీ లక్ష్యం

***రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు గొల్ల నరసింహా యాదవ్***




**తిరుపతి, జనవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకుంటే, వైసిపి వాళ్లు మాత్రం ప్రజలను భయభ్రాంతులను చేసేందుకు హత్య రాజకీయాలకు పాల్పడుతున్నారని, ప్రజల అభివృద్ధి మా తెలుగుదేశం పార్టీ లక్ష్యం, వైసీపీ మాత్రం అరాచకాలు చేస్తుందని మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. తుని నియోజకవర్గం బీసీ నేత లాలం బంగారయ్యను వైసీపీ నేతలు అతికిరాతకంగా హత మార్చారని, అధికారం కోల్పోయామని జీర్ణించుకోలేక బడుగు,బలహీన వర్గాలపై వైసీపీ నేతలు ధమనకాండ కు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. బీసీలలో ఎదిగే నాయకులను అనచి వేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైసీపీ నేతలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని, తప్పు చేసిన వారిని ఎవరిని వదిలి పెట్టేది లేదని చెప్పారు. గత మీ ప్రభుత్వంలో బీసీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించారని,ఆదరణ రద్దు చేశారని,బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసి ఇప్పుడు బీసీలపై వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీలకు అడుగడుగున అవమానాలే జరిగాయన్నారు. జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా పొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన నందన్ సుబ్బయ్యను రోడ్డు మీద అత్యంత కిరాతకంగా హత్య చేశారని, అమర్నాథ్ గౌడ్ ను నడిరోడ్డుపై పెట్రోల్ పోసి నిప్పంటించి చంపారని, పల్నాడులో జల్లయ్య యాదవ్ తోట చంద్రయ్య లాంటి వందలాదిమంది బీసీలను హత్య చేశారని ఆరోపించారు. ఎన్ సి ఆర్ బి రిపోర్టు ప్రకారం 188 మంది ఎస్సీలు హత్య గావించబడ్డారని పేర్కొన్నారు. బిసి వర్గానికి చెందిన రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి చేసింది పెద్దిరెడ్డి ముఠామే అని మీకు తెలియదా? పద్మ అనే బిసి మహిళ వైసీపీలో చేరనన్నందుకు వీధుల్లోకి నగ్నంగా లాగి అవమానంతో ఆత్మహత్యకు ఉసుగొలిపింది మీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. గతంలో అయన్న పాత్రుడు,సబ్బం హరి,పల్లా శ్రీనివాస్ వంటి నేతల ఇండ్లు, భవనాలు కూల్చలేదా, బీసీల తోటలను నరికేసారు ఎందుకు?అని ప్రశ్నించారు. అచ్చం నాయుడు,కొల్లు రవీంద్ర పై అక్రమ కేసులు పెట్టి, యనమల రామకృష్ణుడు పై అట్రాసిటీ కేసు పెట్టలేదా? బీసీ వర్గాన్ని రాజకీయంగా కొట్టి, సామాజికంగా అవమానించి, ఆర్థికంగా దోచుకొని, భౌతికంగా టార్గెట్ చేసి, వ్యవస్థను అనగదొక్కారు అని చెప్పారు. బీసీలకు దక్కాల్సిన 75,760 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించి,ఎనిమిది వేల ఎకరాల అసైన్ భూములను లాక్కొని ఉపాధిని దెబ్బతీశారన్నారు. విద్య, నైపుణ్యం,పారిశ్రామిక రాయితీలు,ఆదరణ వంటి పథకాలు రద్దుచేసి,వివిధ కులవృత్తులు చేసుకునే బీసీ కుటుంబాల పొట్ట కొట్టి వారి భవిష్యత్తును అంధకారం చేశారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్లు మధు, ఎస్ వి ఎం శ్రీధర్ టిడిపి బీసీ సెల్ నాయకులు జగన్నాథం, ఈతమాకుల హేమంత్ యాదవ్, సి రవిశంకర్ యాదవ్ యాదవ్,, రూపేష్ ఆవుల శంకర్ ఇతరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల ను రూపుమాపాలి.

**వివాహం జరిగే ముందే జనన ధ్రువీకరణను పరిశీలించాలి- జిల్లా కలెక్టరు.**



**మచిలీపట్నం జనవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా నిరోధించేందుకు అందరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మత పెద్దలను కోరారు. మంగళవారం ఉదయం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం లో భాగంగా జిల్లా ఉన్నతాధికారులు, మత పెద్దలతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణా జిల్లా పేద జిల్లా కానప్పటికీ ఇక్కడ కూడా బాల్య వివాహాలు జరగడం విచారకరమన్నారు. సాధారణంగా పెళ్ళిళ్ళు రిజిస్ట్రార్ కార్యాలయంలో గాని, గురువులు, మత పెద్దలవద్ద హిందూ, ఇస్లాం, క్రైస్తవ ఆచారాల ప్రకారం జరుగుతున్నాయన్నారు. బాల్యవివాహాలు చేసుకున్న వయోజనులను గాని ప్రోత్సహించిన వారిని గాని, పెళ్ళికి హాజరైన వారిని గాని ఎవరిని వదిలిపెట్టే అవకాశం లేదని చట్టరీత్యా అందరికి ఒకే శిక్ష పడుతుందన్నారు. ఆ శిక్షకు బెయిల్ ఉండదని, లక్ష రూపాయల జరిమానా చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ శిక్ష నుండి మరే ఇతర వేదికలలో తప్పించుకునే అవకాశం లేదని స్పష్టం చేశారు.పెళ్లి జరిగే ముందు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం పరిశీలించాలన్నారు.జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి కే.వి. రామ కృష్ణయ్య మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం 2006 నుండి అమలులోకి వచ్చిందన్నారు. వివాహ వయస్సు అమ్మాయికి 18 సంవత్సరాలని, అబ్బాయికి 21 సంవత్సరాలు ఉండాలన్నారు. బాల్య వివాహాలు జరుగుతుంటే 1098 టోల్ ఫ్రీ నంబర్ కుతెలియచేయాలన్నారు. జిల్లా ఎస్పీ వీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. చట్టం తెలియదని అంటే కుదరదని స్పష్టం చేశారు.పెళ్లి జరిగే ముందే వారి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని గమనించాలన్నారు. బాల్య వివాహాలు జరిపితే బాధ్యులైన వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్దాక్షిణ్యంగా వారిపై కేసులు పెడతామని స్పష్టం చేశారు. మంచి ముహూర్తం అని సమయం దాటితే మళ్ళీ రాదని మంచి పెళ్ళికొడుకు అని భావించి బాల్యవివాహాలు ఎట్టి పరిస్థితుల్లోనూ చేయరాదని సూచించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం కింద 2 సంవత్సరాల జైలు శిక్ష పడుతుందన్నారు. బాల్య వివాహాలు జరుగుతుంటే ఆసమాచారం పోలీసువారికి తెలియచేయాలన్నారు.చిన్నపిల్లలకు మానసిక పరిపక్వత ఉండదని గమనించి పెద్దలు పిల్లల భవిష్యత్తును పాడు చేయవద్దని, వారు చదువుకునేలా చేయాలని హితవు పలికారు.అంతేకాకుండా ఫోక్సో చట్టం కూడా దీనికి అనుసంధానమై వర్తింప చేస్తామన్నారు.గత 3, 4 నెలల కిందట కూడా బాల్య వివాహాలు జరిగి ఉంటే ఆ కేసులను కూడా పరిశీలించి బాధ్యులైన వారిని ఏ ఒక్కరిని వదిలిపెట్టమని స్పష్టం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరం కృషి చేస్తామని, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.బాల్య వివాహాల వలన కలిగే ఆరోగ్య సమస్యలను డిఎంహెచ్వో విపులంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆరచవతీతీచ చంద్రశేఖర రావు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని ఎం ఎం ఎన్ రాణి, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, దేవాదాయ శాఖ ఏసి సాంబశివరావు డీఎస్పీ సిహెచ్ రాజా పలువురు హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు, ప్రజలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల బిల్లులపై వేగం పెంచాలి

**- విద్యుత్, హౌసింగ్ శాఖలతో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సమీక్ష**

**- సిబ్బంది సమన్వయంతో పనులు పూర్తి చేయండి: ఎమ్మెల్యే కె ఎన్ ఆర్.**



**ఎల్బీనగర్ /వార్తప్రభ (జనవరి 20)**:కల్వకుర్తిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ఎలక్ట్రిసిటీ, హౌసింగ్ డిపార్ట్మెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అనంతరం క్యాంపు కార్యాలయానికి వచ్చిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించారు. తదుపరి ఊరుకొండ పేట హనుమాన్ దేవాలయంలో బ్ర హ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గొల్లపల్లిలో వన్ మంత్ -వన్ విలేజ్ -ఫోర్ విజిట్స్

***ప్రజా సమస్యలకు పరిష్కార మార్గమే ముఖ్య ఉద్దేశ్యం.. తహశీల్దారు మస్తానయ్య***





**చేజర్ల జనవరి 20 (వార్తాప్రభ)** "వన్ మంత్ -- వన్ విలేజ్ -- ఫోర్ విజిట్స్" కార్యక్రమం లో భాగంగా మూడవ పర్యటనను "గొల్లపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీయుత చేజర్ల మండల తహశీల్దారు ఆర్ మస్తానయ్య గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను నేరుగా వినిపించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్?లో ఉన్న సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.రెవెన్యూ శాఖ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని గ్రామస్థులు తమ సమస్యలను భయపడకుండా నేరుగా అధికారులకు తెలియజేయ వచ్చని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని "వన్ మంత్ -- వన్ విలేజ్ -- ఫోర్ విజిట్స్" వంటి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా రూపొందించ బడ్డాయని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా రెవెన్యూ శాఖ పనితీరుపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజా ఉపయోగ కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## పుట్టుపల్లి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కరువు

**ఎన్డీయే కూటమికి చెడ్డ పేరు తెస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు**

**చేజర్ల మండల జనసేన అధ్యక్షులు అనిల్ రాయల్**






**చేజర్ల జనవరి 20 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని పుట్టుపల్లి గ్రామం నందు హరిజన కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మంగళవారం జనసేన పార్టీ చేజర్ల మండల అధ్యక్షులు అనిల్ రాయల్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా అనిల్ రాయల్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో కనీసం మౌలిక వసతులు లేకపోవడం చాలా బాధాకరం అన్నారు.కిటికీలకు తలుపులు లేవు కింద ఫ్లోరింగ్ సరిగా లేదు వర్షం పడితే పైన సీలింగ్ నుంచి నీళ్లు కారుతున్నాయి మరుగుదొడ్లు సరిగ్గా లేవు కుళాయిలు అయితే పూర్తిగా విరిగిపోయి ఉన్నాయని ఈ సమస్య మీద పలుమార్లు గ్రామస్తులు ఎంపీడీవో కి తెలియజేసిన కనీస స్పందన లేదని స్వయానా నేనే రెండుసార్లు తెలియజేసిన అసలు పట్టించుకోలేదని అన్నారు.జిల్లా ఉన్నతాధికారులు దీనిపైన తక్షణమే సానుకూలంగా స్పందించి హరిజన బిడ్డలకు పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు హరిబాబు ప్రభుదాసు దిలీప్ ప్రభాస్ మరియు తదితరులు జనసేన నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం.



**మచిలీపట్నం జనవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మంగళవారం మచిలీపట్నం జిల్లా కలెక్టరేట్ పిజిఆరచవతీతీచస్ మీటింగ్ హాల్ నందు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ కె.వి.రామకృష్ణయ్య,జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, డిఆరచవతీతీచ కే.చంద్రశేఖర రావు, కృష్ణాజిల్లా ఆరోగ్య శాఖ అధికారి యుగంధర్ వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, జనవరి 20(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని జూపూడి గ్రామంలో మంగళవారం నాడు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. మూడు రోజులపాటు జరిగే ట్రైనింగ్ తరగతులను జిల్లా పంచాయతీ అధికారి లావణ్య కుమారి ప్రారంభించారు. మొదటిరోజు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామ సమాచారం సేకరణ, వ్యర్థాల సేకరణను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మనోజ్, 7 మండలాల డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, 27 గ్రామాపంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు, జిల్లా డిపిఆర్సి సిబ్బంది, ప్రకాశం జిల్లా ఆర్ పి పాల్గొన్నారు.

# దళితులపై దాడులు ఆపాలి.

*సిఐ నీ, ఎస్ఐ నీ సస్పెండ్ చేసి అ(ట్రా సిటీ కేసు నమోదు చేయండి.*

*.. ఎస్సిసెల్ నేత కన్నమాల శామ్యూల్ డిమాండ్*



పెనుగంచి(ప్రోలు, జనవరి 20( వార్త ప్రభ ) కూటమి ప్రభుత్వం పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగం పొలిటికల్ గవర్నన్స్ ముసుగులో ఇన్ని ఆరాచకాలకు పాల్పాడుతారా..? మీ కక్ష ల పాలన ఫలితంగా గురజాల నియోజకవర్గం,పిన్నెల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త, ఒక దళితుడు, ఒక పేదవాడు అయిన మందా సాల్మన్ హత్యకు గురైన ఘటనపై రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు సమాధానం చెప్పాలని వైసీపీ నేత శామ్యూల్ డిమాండ్ చేశారు. ఈ కూటమి ప్రభుత్వం అన్ని రాష్ట్ర వై ఎస్ ఆర్ సిపి ఎస్సీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్ ఆగ్రహం వ్యక్త పరిచారు. మంగళవారం మీడియా కీ ఒక ప్రకటన విడుదల చేశారు. అనారోగ్యంతో ఉన్న తన భార్యను చూడ్డానికి సాల్మన్ సొంత గ్రామానికి వెళ్తే ఇనుప రాడ్లతో కొట్టి హత్యచేస్తారా? పైగా సాల్మన్‌పైనే తప్పుడు ఫిర్యాదు పెట్టిస్తారా? ఇలాంటి దారుణాలు చేయడానికా మీరు అధికారంలోకి వచ్చింది? ఈ ఘటన ముమ్మాటికీ వైయస్సార్‌సీపీని భయపెట్టడానికి, కట్టడిచేయడానికి మీరు, మీ పార్టీవారి ద్వారా, కొంతమంది పోలీసులు ద్వారా చేస్తున్న, చేయిస్తున్న రాజకీయ హింసాత్మక దాడుల పరంపరలో భాగమే. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, మీరు అజమాయిషీ చెలాయిస్తూ, ఊళ్లో మీకు గిట్టని వారు ఉంటే చంపేస్తామని మీ వాళ్లు, మీ ఎమ్మెల్యే, మీ పోలీసుల బెదిరింపులతో పిన్నెల్లి గ్రామం నుంచి వందలకొద్దీ వైయస్సార్ కార్యకర్తల కుటుంబాలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఇదొక్కటే కాదు, అసెంబ్లీ ఎన్నికలు ముగిసింది మొదలు ఇలాంటి ఎన్నో ఘటనలు పల్నాడు సహా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయి. ఇంత జరుగుతున్నా మారణకాండను ప్రోత్సహించారన్నారు. పౌరులకు రక్షణ కల్పించడం, వారు స్వేచ్ఛగా తమ జీవితాలను గడిపేలా చూడ్డం మీ బాధ్యత కాదా? ముఖ్య మంత్రి గారు అలాంటి బాధ్యతలను నిర్వర్తించడంలో మీరు విఫలం చెందడం, పైగా మీరే మీ కక్షలకోసం శాంతిభద్రతలను దెబ్బతీసి హత్యారాజకీయాలకు వెన్నుదన్నుగా నిలవడం దుర్మార్గమైన విషయం కాదా? మీరు ముఖ్యమంత్రిగా ఉండి చేస్తున్న రాజ్యాంగ ఉల్లంఘన కాదా? అని ప్రశ్నించారు. హింసా రాజకీయాలకు పాల్పడుతున్న మిమ్మల్ని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరన్నారు. తప్పకుండా ఇలాంటి ఘటనలకు మీరు మూల్యం చెల్లించాల్సి ఉంటుందనీ,ఏది విత్తుతారో అదే రేపు పండుతుందన్నది ఎప్పుడూ మరిచిపోకూడదన్నారు. టీడీపీవారి చేతిలో హత్యకు గురైన సాల్మన్ కుటుంబానికి వైయస్సార్‌సీపీ అండగా ఉంటూ వారిని ఆదుకుంటుందన్నారు ఈట్లాంటి ఘటనలు , లేని పక్షం లో పల్నాడు నుచ్చి దళితుల తిరుగుబాటు మొదలవుతుందని అన్నారు., ఎప్పటి కయినా సిఐని, ఎస్ఐ ని సస్పెండ్ చేయాలనీ కన్నమాల శామ్యూల్ ఎస్ సి సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మరియు ఉమ్మడి గుంటూరు పల్నాడు జిల్లాల ఎస్ సి విభాగ పరిశీలకులు డిమాండ్ చేశారు..

# పిఓడబ్ల్యూ కన్నూరి రజితకు విప్లవ జోహార్లు


**- ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి.**



జవహర్ నగర్, జనవరి 20:(వార్తా ప్రభ)ప్రగతిశీల మహిళాసంఘం ( పిఓడబ్ల్యూ) రాష్ట్ర నాయకురాలైన కన్నూరి రజిత మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని భారత కార్మిక సంఘాల సమాఖ్యా (ఇఫ్టూ) జాతీయ కన్వీనర్ షేక్ షావలి ప్రకటించారు. 2026, జనవరి-20, మంగళవారం రోజున వరంగల్ లోని ఒక ప్రవేట్ హస్పటల్ లో వైద్యం వికటించి మరణించిన రజితకు తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు మరియు బందు, మిత్రులకు ఒక పత్రిక ప్రకటనలో ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. 2006 లో సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన, సిపిఐ(ఎం.ఎల్) ప్రజా ప్రతిఘటన, సిపిఐ(ఎం.ఎల్) ఎం.వి.ప్రసాద్ పై మూడు విప్లవ సంస్థలు కలిసి, ఒకే విప్లవ నిర్మాణం కింద సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీగా ఏర్పడి పనిచేయడానికి మరియు ఐక్యతలో కామ్రేడ్ రజిత జీవిత భాగస్వామి అయిన రహస్య ఉద్యమనేత కన్నూరి కుమార్ స్వామి ప్రముఖ పాత్ర వహించాడని అన్నారు. ఆమే తన కుటుంబాన్ని విప్లవ కుటుంబగా మార్చి, ఎందరికో? ఆదర్శంగా నిలిచిన రజిత మరణం రక్త సంబదీకులకు, బందుమిత్రులకు, విప్లవ శ్రేణులకు తీరని లోటు అని అన్నారు. భూపాలపల్లి, చెల్పూర్, పెద్దాపూర్ గ్రామానికి చెందిన కామ్రేడ్ రజిత పిఓడబ్ల్యూ మహిళా సంఘం నాయకురాలిగా వరంగల్ ఉమ్మడి జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాల్లో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నదని గుర్తుచేశారు. నిత్యం పోలీసు నిర్భందాలకు, అక్రమ అరెస్టులకు గురై, జైలు జీవతం కూడ చవిచూసిందని షేక్ షావలి పేర్కొన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ మతతత్వ ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఒక బలమైన ప్రజా ఉద్యమాలు, వర్గపోరాటాలు నిర్మాణం జరుగుతున్న క్రమంలో భౌతికంగా రజిత లేని లోటు తీర్చలేనిదని ఆవేదన చెందారు. ఒంట్లో నలత కారణంగా సోమవారం రోజు తన నివాసం నుండి నవ్వుతూ వైద్యం కోసం వెళ్ళి, 24 గంటలలోనే తొలి శ్వాస విడిచారు. రజితకు షేక్ షావలి విప్లవ జోహార్లు తెలియజేశారు.

# హరిహరపురంలో ఘనంగా త్రిశక్తి దేవాలయ 12వ వార్షికోత్సవం.

**-ప్రత్యేక పూజలు పాల్గొన్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి.**



**ఎల్బీనగర్ /వార్త ప్రభ (జనవరి 20):**బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని హరిహరపురంలోని త్రిశక్తి దేవాలయ 12వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడగా, నిర్వహణ కమిటీ సభ్యులు ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిక్కచ్చి అయిన కథనాలకు... నిలువుటద్దం నినాదం పత్రిక

*జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య.*

*అట్టహాసంగా నినాదం క్యాలెండర్ ఆవిష్కరణ.*



**జవహర్ నగర్ జనవరి 20: (వార్తా ప్రభ)**నిక్కచ్చి అయిన కథనాలకు నిలువుటద్దంగా నినాదం దినపత్రిక నిలుస్తుందని జవహర్ నగర్ మాజీ తొలి మేయర్ మేకల కావ్య అన్నారు. నినాదం దినపత్రిక 2026 సంవత్సరపు క్యాలెండర్ ని ప్రముఖుల మధ్య మంగళవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు ఒక బలమైన పునాదిగా నిలుస్తున్నాయని ఆ పునాది గట్టిగా ఉంటేనే ఇల్లు గట్టిగా ఉంటుంది అలాగే పత్రికల్లో నిక్కచ్చితనం నిజాయితీ నికార్సైన వార్తలు ఉంటేనే ఆ పత్రిక జనాదరణ పొందుతుందని అటువంటి మేలైన పత్రిక నినాదం దినపత్రిక అని కొని యాడారు. నిష్పక్షపాతంగా వార్తలు అందిస్తూ ప్రజా సమస్యలపై నినాదం దినపత్రిక నిరంతరం పోరాటం కొనసాగించడం అభినందనీయమని అనుక్షణం నినాదం దినపత్రిక ప్రజల పక్షంగా నిలబడడం ఒక విధానమైన నినాదం పత్రికకే చెల్లిందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభమైన పత్రికారంగం పటిష్టంగా ఉన్నప్పుడే సమాజం ప్రగతి పథంలో ప్రయాణిస్తుందని పేర్కొన్నారు. పత్రికలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను ఎత్తిచూపుతూ పాలకులను అప్రమత్తం చేయడంలో పత్రికల పాత్ర నిష్పక్షపాతంగా ఉండాలని తెలిపారు. నినాదం పత్రిక అంటేనే నికార్సైన జర్నలిజానికి చిరునామగా మారిందని నినాదం కొన్ని సంవత్సరాలుగా సంచలనాత్మకమైన కథనాలను ప్రచురిస్తూ సమగ్రంగా వార్తలను ప్రజలకు చేరవేస్తుందని అసలైన నికార్సైన వార్తలతోరాణించడం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనదైన శైలిని కొనసాగిస్తూ ప్రజల్లో చిరకాలంగా నిలిచిపోయిన నినాదం పత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, నరసింహ, తూటి శ్రీనివాసులు, లక్ష్మణ్, శ్రీధర్, నినాదం పత్రిక జర్నలిస్ట్ పందిరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాలు బయటపెట్టినందుకే హరీష్ పై కేసుల వేధింపు

*టిఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్*



**శేరిలింగంపల్లి,జనవరి 20 (వార్తాప్రభ):**సింగరేణి బొగ్గు గనుల కాంట్రాక్ట్ కుంభకోణం బయటపెట్టినందుకే హరీష్ రావుకు సిట్ నోటీసులు ఇచ్చింది అని శేరిలింగంపల్లి యువ నాయకులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు.రెండేళ్ల నుంచి మంత్రులు అనేక కుంభకోణాలకు పాలపడుతున్నారని ఆరోపించారు.కుంభకోణాలను ఎప్పటికప్పుడు బయటపడుతూనే ఉంటామని వెల్లడించారు.బీ ఆర్ ఎస్ పార్టీ శాసన సభ వేదికగా,ప్రజా క్షేత్రంలో బయట పెడుతుంటే కేసులు పెడుతున్నారని చెప్పారు.ఒకసారి కాళేశ్వరం కేసు అని,ఇంకో సారి ఈ కార్ రెస్ అని,మరోసారి విద్యుత్ కేసు అని విచారణ పేరుతో పిలుస్తున్నారని మండిపడ్డారు. ఎన్ని సార్లు నోటీసులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హామీలను నిలదీస్తూనే ఉంటామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో దండుపాళ్యం ముఠా ప్రభుత్వాన్ని నడిపిస్తుందని విమర్శలు చేశారు.సమ్మక్క సారక్క టెండర్ల విషయంలో మంత్రుల మధ్య కొట్లాట జరిగిందన్నారు.పారిశ్రామిక భూములను రేవంత్ రెడ్డి బంధువులకు అప్పగిస్తున్నారని చెప్పారు.హ్యామ్ రోడ్ల పేరుతో కుంభకోణం జరగబోతుందని ఆరోపించారు. రూ. 1600 కోట్ల విలువైన బొగ్గు గనుల కాంటాక్ట్ విషయంలోనే ముఖ్యమంత్రి,మంత్రులకు మధ్య గొడవలు జరిగాయాన్నది జగమెరిగిన సత్యం అన్నారు.రోజుకొక కుంభకోణాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వ కుంభకోణాల పై సిట్ వెయ్యాలని డిమాండ్ చేశారు.టీవీ సీరియల్ లా రోజుకో కేసు పేరుతో డ్రామా నడిపిస్తున్నారని చిర్రా రవీందర్ యాదవ్ మండిపడ్డారు.తాము ప్రశ్నిస్తుంటే మా పై కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంత డైవర్షన్ పాలిటిక్స్ చేసిన రేవంత్ రెడ్డి అవినీతి బయటపడుతూనే ఉంటుందన్నారు.ప్రజలకు కోసం జైలుకు వెళ్ళిన వ్యక్తి హరీష్ రావు అని కొనియాడారు. కేసీఆర్ సైనికులం మేము భయపడమని చెప్పారు.హరీష్ రావు వెంట యావత్ తెలంగాణ సమాజం ఉందని,సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇచ్చిన హరీష్ రావు పై కావాలని నోటీసులు ఇచ్చారని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చెయ్యలేక డైవర్ట్ పాలిటిక్స్ చేస్తూ వస్తున్నారు అని మండిపడ్డారు.ప్రజల కోసం మాట్లాడుతున్న హరీష్ రావు పై కేసులు పెడుతున్నారుని,అవినీతికి పాల్పడుతున్న రేవంత్ రెడ్డి పైన విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఎన్ని కుట్రలు చేసిన హరీష్ రావు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు.ప్రజా పాలన పేరుతో కేసులు పెడుతున్నారని,ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని తెలిపారు.ఇచ్చిన హామీలు అమలు చెయ్యకుండా డైవర్ట్ పాలిటిక్స్ చేస్తూ కాలం వెళ్లదిస్తున్నారని మండిపడ్డారు. నైని బొగ్గు టెండర్ తో పాటుగా రేవంత్ రెడ్డి బావమరిది టెండర్ రద్దు చేయాలని హరీష్ రావు మాట్లాడడం జరిగిందని,బాధ్యత గల ప్రభుత్వం ఐతే సమాధానం చెప్పాలి అన్నారు. సమాధానం చెప్పకుండా రాత్రికి రాత్రే హరీష్ రావుకు నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను అంతే ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు.ఆడలేక మద్దేల దరువు అన్నట్లు ప్రభుత్వం తీరు ఉందని చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు.ప్రభుత్వం చేసిన అవినీతి కప్పి పుచ్చుకునేందుకు ఈ డ్రామాని మొదలు పెట్టారని,కుట్రలు,కేసులతో బీఆర్ఎస్ నేతలను ఆపలేరని చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు.

# "తపోవన్" లో చదువుతో పాటు క్రీడలకు పెద్ద పేట


**ప్రిన్సిపల్ గుమ్మడపు శేషగిరి**



టి. ప్రభుదేవా వాలీబాల్ క్రీడాకారుడు



పి. తనుష్. త్రో బాల్ క్రీడాకారుడు.



కే. భార్గవి. అథ్లెటిక్స్ క్రీడాకారిణి.

**పెనుగంచి(ప్రోలు, జనవరి 20( వార్త ప్రభ)** పెనుగంచి(ప్రోలు మండల కేంద్రంలో "తపోవ న్ " విద్యాలయంలో చదువుతో పాటు క్రీడలకు పెద్ద పేట వేస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా పాఠశాల జరుగు సమయంలో యూకేజీ నుండి హైస్కూల్ విద్యార్థులకు నిత్యం క్రీడల్లో పాల్గొనేలా ప్రణాళిక తయారుచేసి, క్రీడల పట్ల అవగాహన కనిపిస్తున్నారు. విద్యార్థులలో ఆటల ప్రాముఖ్యత పెరుగుదల, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడల్లో తమ పాఠశాల విద్యార్థులు విజయాలు సాధించేలా అను దినం శిక్షణలు ఇస్తున్నారు. పాఠశాల సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు వేమూరి అజయ్ కుమార్ విద్యార్థులకు క్రీడలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి నిరంతరం సాధన చేస్తున్నారు. ఎంత గొప్ప ఆటగాడైనా క్రీడా మైదానం లోనే తయారవుతాడని నమ్మే పాఠశాల ప్రిన్సిపాల్ గుమ్మడపు శేషగిరి పాఠశాల క్రీడాభివృద్ధికి పాటుపడుతూ, విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యానికి సాన పెడితేనే వారు ఉన్నత స్థాయికి



రాణిస్తారని, ఇందుకు పాఠశాల స్థాయి నుంచే బీజం పడాలనేది తమ ఉద్దేశమని, చదువుతోపాటు ఆటలు కూడా ముఖ్యమని, ఇవి విద్యార్థుల్లో శిక్షణ, సహనం, చురుకుతనం వంటిలక్షణాలుపెంపొందుతాయన్నారు. నిత్యం విద్యార్థులు త్రో బాల్, వాలీబాల్, టెన్నికాయిట్, కో కో, చదరంగం, అథ్లెటిక్స్ లలో శిక్షణలుపొందుతున్నారు. 2026--2027 సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకొని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగు పోటీల్లో అత్యంత విజయాలు సాధించేలా అనునిత్యం సాధన చేస్తున్నారు. ఆధునిక కాలంలో కనుమరుగవుతున్న సంప్రదాయ ఆటలో ప్రాముఖ్యతను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భావించుచునభావించుచున్నారు. పాఠశాలలో చదువుతున్నా కొంతమంది క్రీడాకారులను ఎంపిక చేసి వారికి ఆటల పోటీల్లో మేల్కొవలు నేర్పుతున్నారు తద్వారా వారు జిల్లా, రాష్ట్రస్థాయి జరుగు పోటీల్లో విజయం సాధించేలా శిక్షణ ఇస్తున్నారు.

**ప్రోత్సహిస్తే రాణిస్తాం :**టీ.ప్రభు దేవా 9వ తరగతి చదువుతున్న వాలీబాల్ క్రీడాకారుడు. ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరుగు వాలీబాల్ ఆటలో రాష్ట్రస్థాయి ఎంపిక కోసం నిరంతరం సాధన చేస్తున్నాడు. ప్రోత్సహిస్తే రాణిస్తామని అంటున్నాడు.

**ప్రత్యేక శిక్షణ అవసరం :** పి. తనుష్. త్రో బాల్ క్రీడాకారుడు. మా పిఈటి సార్ విద్యార్థులకు చక్కగా క్రీడల్లో తర్ఫీదిస్తున్నారని, జిల్లా, రాష్ట్ర, జాతీయ పోటీల్లో రాణించడానికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు అన్నారు.

**విజయమే లక్ష్యంగా సాధన:** కే .భార్గవి. అథ్లెటిక్ క్రీడాకారిణి. జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడల్లో జరుగు పోటీల్లో విజయమే లక్ష్యంగా నిరంతరం సాధన చేస్తున్నాను ఈ సాధన కోసం నిరంతరం కృషి, పట్టుదలతో చేస్తున్నానని తెలిపారు...

# వార్తాప్రభ నూతన సం. క్యాలెండర్ ఆవిష్కరించిన బిజెపి ఇంచార్జ్ మాధవరం

**కూకట్ పల్లి, జనవరి 20(వార్తాప్రభ):**వార్తాప్రభ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కూకట్‌పల్లి బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు ఆవిష్కరించారు.మంగళవారం వివేకానంద నగర్‌లోని తన నివాసంలో సీనియర్ జర్నలిస్ట్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన ఃఃవార్తా ప్రభఃః నూతన సంవత్సర క్యాలెండర్‌ను బి.ఎన్. వీరు యాదవ్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాధవరం కాంతారావు మాట్లాడుతూ వార్తాపత్రికలు అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నాయని అన్నారు. సమాజానికి దోహదపడే విధంగా నిజాలను నికర్షగా ప్రజల ముందుకు తీసుకువచ్చే పాత్ర పత్రికలదేనని పేర్కొన్నారు.వార్త ప్రభ పత్రిక భవిష్యత్తులో మరింత విశ్వసనీయతను సంపాదించి మంచి పేరు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్.వీరు యాదవ్ వినోద్ గౌడ్,గుప్తా, వేణుగోపాల్,నర్వ పవన్ కుమార్, తోట రమేష్, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# విహెచ్ఆర్ ఆపన్న హస్తం!!

**చదువుకు అండగా హరీష్ రెడ్డి**

**నిరుపేద విద్యార్థికి 20వేలు ఆర్థిక సాయం**

**హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 20 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నియోజకవర్గంలో మానవత్వం మరోసారి చాటుకుంది. ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమయ్యే స్థితిలో ఉన్న ఓ విద్యార్థికి బీఆరచవతీతీచస్ రాష్ట్ర నాయకులు, వీహెచచవతీతీచర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆపన్నహస్తం అందించి భరోసానిచ్చారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని ఎల్?బి నగర్ (53వ డివిజన్) నివాసి అయిన చింతకింది రుత్విక్ అనే విద్యార్థికి 20వేలు ఆర్థిక సాయం నేరుగా అందజేశారు వీహెచచవతీతీచర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదు. కష్టపడి చదివి సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకోవడమే విద్యార్థి ఇచ్చే అసలైన బహుమతి అని అన్నారు. సకాలంలో స్పందించి ఒక విద్యార్థి భవిష్యత్తును కాపాడినందుకు 53వ డివిజన్ ప్రజలు, విద్యార్థి కుటుంబ సభ్యులు హరీష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాలుష్యం కు ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ సిబ్బందికి గాగుల్స్ అందజేత




**శేరిలింగంపల్లి,జనవరి 20 (వార్తాప్రభ):**సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్,మంగళవారం సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లో గాగుల్స్ అందజేశారు.రోడ్లపై విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కి కాలుష్యం, ఎండ నుంచి రక్షణ కోసం గాగుల్స్ అందజేశామని ఆయన తెలిపారు.ట్రాఫిక్ పోలీసులు ఆరోగ్యంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరన్నారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంత రావు,మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి,మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి,కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీ గిరిప్రసాద్,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ సబ్ ఇన్ స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన పార్టీలోకి నాగేంద్రబాబు



**జవహర్ నగర్, జనవరి 20:(వార్తా ప్రభ)**మేడ్చల్ లో ఏర్పాటుచేసిన జనసేన మేడ్చల్ రంగారెడ్డి జిల్లాల జనసేన సమావేశంలో పాల్గొని జనసేన పార్టీలో చేరిన నాయకులు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ఆంధ్ర రా(ష్టాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలంగాణలో కూడా మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేయాలని జనసేన నిర్ణయించడంతో తెలియజేశారు. నాగేంద్రబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ లాంటి నాయకుడు తెలంగాణ రా(ష్టానికి ఎంతో అవసరం ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల్లో అందరూ స్వార్థపూరితంగా తయారయ్యారని పవన్ కళ్యాణ్ తో మాత్రమే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం తెలిపారు. ప్రజలందరూ పవన్ కళ్యాణ్ వెంట నుంచి జనసేన కొండగా నిలవాలని కోరారు. తెలంగాణలో అధిక మున్సిపాలిటీలు జనసేన కవచం చేసుకుంటుందని భీమా వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించారని తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే జనసేన పోటీ చేసే అవకాశం ఉందని తెలిపారు. నాగేంద్రబాబు 50 మందితో కలిసి జనసేన పార్టీలో చేరారు.

# పశ్చిమలో వైకాపా సంస్థాగత నిర్మాణా సన్నాహక సమావేశం

**పాల్గొన్న వెలంపల్లి, దేవినేని, వరికూటి, కందుల**



**విజయవాడ పశ్చిమ జనవరి 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి మంగళవారం స్థానిక బ్రాహ్మణ వీధిలోగల ఓ ఫంక్షన్ హాల్ నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ కమిటీల టాస్క్ ఫోర్స్ అబ్జర్వర్ వరికూటి అశోక్ బాబు, పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ కందుల రవీంద్ర రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, నియోజకవర్గ కమిటీల అబ్జర్వర్ ఆళ్ల చెల్లారావు పాల్గొని పశ్చిమ నియోజకవర్గంలో ముఖ్య నాయకులకు పార్టీ సంస్థాగత నిర్మాణానికి సంబందించిన విషయాలను వివరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం ప్రతి నియోజకవర్గంలో పది వేల మంది పార్టీ నాయకులను గుర్తించే దిశగా సన్నాహక సమావేశం పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించడం జరిగింది నియోజకవర్గ నాయకులు పార్టీ పదవుల నియమాకంలో ద్రుష్టి సారించి పటిష్టంగా పదవులు వేసి వెలంపల్లి ని మళ్లి మంత్రిగా చేసేందుకు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గట్టిగ కృషి చేసి పదవులు నియామకంలో ద్రుష్టి సారించి పార్టీ గెలుపుకి కృషి చేయాలన్నారు. కందుల రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణానికి అందరు సమిష్టిగా కృషి చేయాలన్నారు అందరు కలిసి కట్టుగా పార్టీ పదవుల నియమాకంలో పాల్గొనాలన్నారు. వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కమిటీలను పట్టిష్టంగా నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

# 102 మంది లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ




**నందిగామ,జనవరి 20 (వార్తాప్రభ) :** నియోజకవర్గంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో భాగంగా 102 మంది లబ్ధిదారులకు అక్షరాలా 34,26,529 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళవారం ప్రభుత్వ విప్ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పందిళ్ళపల్లి రమాదేవి మరియు భారతీయ జనతా పార్టీ జిల్లా ఓ బి సి ప్రధాన కార్యదర్శి తొర్లికొండ సీతారామయ్య లతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా గుర్తించి వారికి అవసరమైన సహాయాన్ని వేగంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ సహకారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు హర్షధ్వానాల మధ్య కూటమి ప్రభుత్వానికి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రధాన ప్రాధాన్యత అనే విషయం మరోసారి ఈ కార్యక్రమం ద్వారా రుజువైంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మండల పట్టణ పార్టీ తెదేపా అధ్యక్షులు, గ్రామ వార్డు తెదేపా అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, వివిధ దాల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, కూటమిన్ నేతలు లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొవ్వొత్తుల నిరసనలు తెలియజేసిన వైసిపి



**విస్సన్నపేట,జనవరి 20 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుంటూరు జిల్లా పిన్నెల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త మందా సాల్మన్ ను హత్య చేసిన దోషులను శిక్షించాలని వైసిపి పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాసు సుధారాణి దంపతులు రాష్ట్ర వైసీపీ కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, ఎంపిపి గద్దల మల్లయ్య, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి సిరసాని ప్రకాష్, అధికార ప్రతినిధి ముంగా జయరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లెపాం లక్ష్మయ్య, తాత కుంట్ల ఉపసర్పంచ్ మేడ మల్లయ్య, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ జయకర్, ఎన్టీఆర్ జిల్లా యూత్ కార్యదర్శి చింతల ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ మేడా తిరుపతిరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు, వార్డ్ మెంబర్ పిల్లి రాజేష్, లకుశీ పవన్, గొర్రె లాజర్, కల్ నాయక్, శీలం శ్రీను, చిన్నప్ప, బడుగు భాస్కరరావు, డాక్టర్ దాస్, సతీష్ తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జనవాణిలో సమస్యలు సత్వరం పరిష్కారించాలి: ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,జనవరి 20 (వార్తాప్రభ) :** జనవాణిలో అర్జీలను పరిశీలించి సత్వరం పరిష్కారించాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అధికారులను ఆదేశించారు. జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళగిరి జన సేన పార్టీ కేంద్ర కార్యాలయంలో 2వ రోజు జనవాణిలో ఎమ్మెల్యే పంతం నానాజీ పాల్గొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యలను నమోదు చేసుకుని, తక్షణం పరిష్కారం అవసరమైన సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు అనిత,గంజి చిరంజీవి లీగల్ సెల్ నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుడు కందుల నాగేశ్వరావుని పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్...



**కృత్తివెన్ను,జనవరి 20 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం మల్లేశ్వరం గ్రామ మాజీ సర్పంచ్ జనసేన నాయకుడు కందుల నాగేశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన విషయాన్ని తెలుసుకున్న పెడన నియోజకవర్గ శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ మంగళవారం ఆయన నివాసం వద్దకు వెళ్లి నాగేశ్వరావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు , మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసి రావు, డీసీ చైర్మన్ బొర్రా కాశి, మల్లేశ్వరం ప్రెసిడెంట్ చెన్ను శ్రీను, మల్లేశ్వరం మాజీ ఎంపిటిసి జొన్నలగడ్డ గడ్డ కొండ మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లిపాలెం పిఎసిఎస్ వద్ద వడ్డీ రాయితీ నగదు రైతులకు పంపిణీ



**కోడూరు,జనవరి 20 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం పిఎసిఎస్ ద్వారా 2023-24 సంవత్సరములో రైతులకు ఇచ్చిన వ్యవసాయ ఋణాలు సకాలంలో తిరిగి చెల్లించిన రైతులకు 3 వడ్డీ రాయితీ కల్పించడం జరిగిందని పిఎసిఎస్ చైర్ పర్సన్ బొలిశెట్టి విఠల్ రావు అన్నారు. ఉల్లిపాలెం పిఎసిఎస్ లో 466 మందికి గాను 886048/- రూపాయలు వారి యొక్క పిఎసిఎస్ ఎస్బి ఖాతా ద్వారా జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పర్సన్ లు బడే శ్రీనివాసరావు, విశ్వనాధపల్లి ప్రభుదాసు, సంఘ సెక్రటరీ మత్తి అర్జునరావు, రైతులు బడే రమేష్ బాబు, బడే శ్రీమన్నారాయణ, రాసంశెట్టి నాగరాజు, మాచర్ల భీమయ్య, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## చినపాండ్రాక నుండి ఇంతేరు వెళ్ళు రోడ్డు పనులకు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ శంకుస్థాపన....



**కృత్తివెన్ను,జనవరి 20 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం చినపాండ్రాక నుంచి ఇంతేరు వెళ్ళు రహదారి పనులకు మంగళవారం పెడన నియోజకవర్గ శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ రహదారి అభివృద్ధి పనుల నిమిత్తం ఓ ఎన్ జి సి 132.36 లక్షల నిధులను సమకూర్చగా, ఎం.ఎల్.ఎ కృష్ణ ప్రసాద్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత వైసిపి హయాంలో ఎక్కడా కూడా బుట్ట మన్ను పోసిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ మొదలైంది అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసీరావు, డి సీ చైర్మన్ నెక్కంటి భాస్కరరావు, కృష్ణా జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కూనసాని చిన్నా, కృత్తివెన్ను మండల టిడిపి అధ్యక్షుడు నాగిడి చెన్నకేశవులు, ప్రధాన కార్యదర్శి యాదం రెడ్డి కొండ, అర్తమూరు డిసి చైర్మన్ బొర్రా కాశి, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు..

# వైన్ షాపుల్లో మందుబాబుల నిలువుదోపిడీ..

## ఎంఆర్పి ధరలకు మించి మద్యం అమ్మకాలు




**చల్లపల్లి/అవనిగడ్డ,జనవరి 20 (వార్తాప్రభ) :** చల్లపల్లి వైన్ షాపుల్లో మందుబాబులు నిలువుదోపిడీకి గురవుతున్నారు. ఎంఆర్పి ధరలకు మించి లిక్కర్ అమ్మకాలు చేస్తూ మద్యం వ్యాపారులు వినియోగదారులను బహిరంగంగా దోచుకుంటున్నారు. రూ 130ల ఎంఆర్పి గల ఓల్డ్ అడ్మిరల్ క్వార్టర్ బాటిల్ రూ 140లకు విక్రయిస్తున్నారు.పది రూపాయల అధనం ఎందుకు అని ప్రశ్నిస్తే ప్రభుత్వం అమ్ముకోమంది మేము అమ్ముతున్నాం అంటూ దబాయిస్తున్నారని వినియోగదారులు ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. సీసా పై ముద్రించిన ఎంఆర్పి ధరలకు మించి అధిక ధరలకు అమ్ముతున్నా అధికారులు స్పందించకపోవడంతో మద్యం వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు ప్రకారం షాపుల వద్ద ప్రదర్శించాల్సిన స్టాకు వివరాలతో కూడిన ధరల పట్టిక మచ్చుకు కూడా లేకపోవడం పర్యవేక్షణ అధికారుల వైఫల్యాన్ని ఎత్తి చూపుతుంది.రూ 99ల విలువ గల మద్యం బ్రాండ్ బెల్ట్ షాపుల్లో మినహా లైసెన్స్ షాపుల్లో కనిపించడంలేదని వినియోగదారులు వాపోతున్నారు.ప్రభుత్వ మద్యం పాలసీ నిబంధనలు కనీసం పాటించకుండా ఇష్టారాజ్యంగా మద్యం విక్రయాలు జరుపుతున్నా ఏ అధికారి కనీసం పట్టించుకోవడం లేదని వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంభంధిత అధికారులు వెంటనే స్పందించి ఎంఆర్పి ధరలకు మించి మద్యం అమ్మకాలు సాగిస్తున్న వైన్ షాపులపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు వినియోగదారుల డిమాండ్ చేస్తున్నారు.

# శివకేశవుల సేవలో చిన్న, చిట్టిబాబు లు..

–భీమేశ్వరాలయం, వేంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్టీల నియామకం..




**గుడివాడ,జనవరి 20 (వార్తాప్రభ) :** పట్టణంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాశస్త్యం గల భీమేశ్వరాలయం, వెంకటేశ్వర స్వామి దేవస్థానాలకు ధర్మకర్తలను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ మెంబర్ సెక్రటరీ, కమీషనర్ ఎఫ్ఎసి కె.రామచంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. శాసనసభ్యులు వెనిగండ్ల రాము సిఫార్సు మేరకు రెండు ఆలయాలకు దేవాదాయశాఖ నిబంధనలకు అనుగుణంగా ట్రస్టీలు నియమించబడ్డారు. ఇప్పటికే భీమేశ్వరాలయానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పట్టపు శ్రీనివాసరావు కుమారుడు పట్టపు వెంకట సత్యనారాయణ (చిన్న), అదే విదంగా వేంకటేశ్వర దేవస్థానానికి తెలుగుదేశం పార్టీ నాయకులు లింగం శివరాం ప్రసాద్ (చిట్టిబాబు) లకు ఛైర్మన్ గిరిలను కట్టబెట్టేందుకు సూత్రప్రాయంగా నిర్ణయించారు. భీమేశ్వరాలయం ధర్మకర్తల మండలి సభ్యులుగా పట్టపు వెంకట సత్యనారాయణ, పెర్నేరు విశ్వనాధరావు, తేళ్ల సూర్యనారాయణ, దొండపాటి నాగరాజు, పొగిరి వెంకట రమణ, గేదెల కళ్యాణి, వరెం మాధవి లత, ఎరికపాటి సుశీల, మాదాల సునీల, ముప్పిడి ఉమామహేశ్వరరావు, పాతపాటి శ్రీవిద్యలు, ఎక్స్ అఫీషియో మెంబర్ అర్చకులు మామిళ్ళపల్లి సోమేశ్వరరావులు నియమితులయ్యారు. అదే విధంగా వేంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల సభ్యులుగా లింగం శివరాం ప్రసాద్, నిమ్మగడ్డ వెంకట రామకృష్ణారావు, చందు శ్రీనివాసరావు, పిచ్చెట్టి రాజేశ్వరరావు, వేదాంతం కృష్ణవేణి, కొడాలి విజయలక్ష్మీ, గూడపాటి సునీత, పంతంగి హేమ, జోగి సాంబశివరావు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా అర్చకులు వేదాంతం అప్పలాచార్యులు నియమితుల య్యారు. నియామకపు ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ధర్మకర్తల మండలి సమావేశంలో పాలకవర్గ ఛైర్మన్లను ఎన్నుకుంటారు. వీరి పదవీ కాల పరిమితి నియామకపు ఉత్తర్వులు విడుదలైన నాటి నుండి రెండు సంవత్సరాలు పదవికాల పరిమితి.. శాసనసభ్యులు వెనిగండ్ల రాముకు పట్టపు చిన్న మరియు ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు కలసి ధన్యవాదాలు తెలిపారు. వెంకటేశ్వరస్వామి ఆలయం, భీమేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్లుగా నియమితులు కాబోతున్న చిట్టిబాబు, చిన్నలను కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు, ఎపిఎస్ డబ్ల్యుసి ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, టిడిపి సీనియర్ నాయకులు లింగం ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ పిన్నమనేని బాబ్జి, డా॥ గోర్జి సత్యనారాయణ, చేకూరి జగన్మోహనరావు, వెనిగండ్ల రామకృష్ణ (నాని), జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, డా॥ కొడాలి సోమసుందరరావు, నవభారత్ ఖాదీస్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, కడియాల గణేష్, మాటూరి రంగనాధ్, యార్లగడ్డ సుధారాణి, డిఆర్బి ప్రసాద్ తదితరులు అభినందించారు.

# గుడివాడ మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్‌గా "మట్టా రాజా"

–బాధ్యతలు స్వీకరించిన రాజాకు పట్టణ ప్రముఖుల అభినందనలు..




**గుడివాడ,జనవరి 20 (వార్తాప్రభ) :** పెడనలో మున్సిపల్ కార్యాలయ మేనేజర్‌గా సేవలు అందిస్తున్న మట్టా రాజా పదోన్నతి బదిలీపై గుడివాడ పురపాలక సంఘం రెవెన్యూ ఆఫీసర్‌గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలోని వివిధ పురపాలక సంఘాల్లోని వివిధ హోదాల్లో ఆయన సేవలు అందించారు. శాసనసభ్యులు వెనిగండ్ల రాము, అదే విధంగా మున్సిపల్ కమీషనర్ సింహాద్రి మనోహర్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన మట్టా రాజాను పలువురు మున్సిపల్ ఉద్యోగులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, సాహితీ సంస్థల ప్రతినిధులు కలసి అభినందించారు. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగి పల్లపు అనీల్, చార్లీ చాప్లిన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు నరహరశెట్టి ప్రసాద్, కృష్ణయ్య, పురపాలక సంఘం వివిధ శాఖల ఉద్యోగులు ఆయన్ను అభినందించారు. ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాజా మాట్లాడుతూ గుడివాడ పట్టణం తనకు సుపరిచితమేనని రెవెన్యూ ఆఫీసర్‌గా తన విధి నిర్వహణకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన రాజాకు ఉపాధ్యాయులు పివి సత్యనారాయణ, డా. కొడాలి సోమ సుందరరావు, నవభారత్ ఖాదీస్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, పల్లెబాట రాజా, మాజీ కౌన్సిలర్ వసంతవాడ పెద దుర్గారావు, అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మాటూరి రంగనాధ్, డా. ఎమ్మెస్వీ సత్యనారాయణబాబు, డైట్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎంవిజి ఆంజనేయులు, గౌడ సంఘం మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, రిటైర్డు హెచ్ఎం మట్టా యుగంధర్, పెదపారుపూడి డిప్యూటీ ఎండివో వంగా శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపారు.

# 8వ జత నేత్రాల సేకరణ

● వాసవి జాగృతి క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో..



**గుడివాడ,జనవరి 20 (వార్తాప్రభ) :** గత రాత్రి సత్యనారాయణపురంలో నివాసముంటున్న కోన లలితాంబ ( 82 సం॥ ) గుండెపోటుతో మృతిచెందగా.. చిన్నం గంగాధర్ యొక్క సమాచారం మేరకు నేత్రదాన ప్రోత్సాహకులు గాదె మోహన్ బాబు వారి కుటుంబ సభ్యులైన కుమారుడు విశ్వేశ్వరరావు కుమార్తె భాగ్యలక్ష్మి అనుమతితో విజయ వాడ -ఎల్వి ప్రసాద్ ఐ ఇనిస్ట్యూట్ టెక్నీషియన్ బాలమణి ద్వారా నేత్రాలను సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా మోహన్ బాబు మాట్లాడుతూ వీరి నుండి సేకరించిన నేత్రాల వలన మరో ఇరువురికి చూపుని కల్పించవచ్చని పేర్కొన్నారు క్లబ్ అధ్యక్షులు శేగు వెంకటప్రసాద్ ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్ట్యూట్ వారి సర్టిఫికెట్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు సముద్రాల జగ్గారావు సముద్రాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డా॥ ఆర్.జయప్రద



**గుడివాడ,జనవరి 20 (వార్తాప్రభ) :** స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ మరియు గైనకాలజిస్టు సేవలు అందిస్తున్న డా॥ ఆర్.జయప్రద బాధ్యతలు స్వీకరించారు. వైద్యశాఖ ఉన్నతాధికారులు ఆమెకు చార్జీను అప్పగిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. గత సంవత్సర కాలంగా ఆమె ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు. జయప్రద భర్త తిరుమలరావు హోమియో వైద్య నిపుణులు. గతంలో జయప్రద ఇన్చార్జ్ మెడికల్ ఆఫీసర్గా వీరంకి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్‌గా కాటూరు, సిహెచ్సిగా కంకిపాడు, మరియు ఉయ్యూరు అసిస్టెంట్ సివిల్ సర్జన్ ఏరియా ఆసుపత్రి చింతలపూడిలలో సేవలు అందించారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంటుగా చార్జి తీసుకున్న జయప్రదను ఏరియా ఆసుపత్రి వివిధ విభాగాల సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా వైద్య సేవలకై ఆసుపత్రి విచ్చేసే వారికి బాధ్యతతో సేవలు అందిస్తానని వైద్యులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళతామన్నారు.

## కంబైన్డ్ వార్షిక శిక్షణ శిబిరంలో ఎఎన్ఆర్ కళాశాల ఎన్.సి.సి. క్యాడేట్స్



**గుడివాడ,జనవరి 20 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాల 38 మంది ఎన్.సి.సి. క్యాడేట్స్ 9 జనవరి 2026 నుండి 18 జనవరి 2026 వరకు జరిగిన కంబైన్డ్ వార్షిక శిక్షణ శిబిరంలో శిక్షణ పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.జె.ఎస్.కుమార్ తెలియజేసారు. సి.ఎ.టి.సి. ట్రైనింగ్ క్యాంపు, ఆదిత్య యూనివర్సిటీ, సూరంపాలెం, కాకినాడలో జరిగిన శిక్షణా శిభిరంలో పాల్గొని షూటింగ్, డ్రిల్, ఫైలెట్స్, బెస్ట్ ఫోటోగ్రఫీ మరియు టగాఫోర్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచారు. క్యాడేట్స్ జి. గౌరీ శంకర్, యన్ రాజేష్, పి వి ఆర్ కార్తీక్, వి శ్రీకాంత్, డి. కె శ్రీ రాజ్ కుమార్, వి రోహిత్, జి నాగ ఫణీంద్ర, జె నవీన పి నాగ లక్ష్మి, పి నాగ సంజన, బి తేజస్వరి, యన్ లక్ష్మి ప్రసన్న లకు ఉత్తమ ప్రతిభ కనపర్చినందుకు గాను 18 ఆంధ్రా బెటాలియన్ ఎన్.సి.సి. కాకినాడ వారు మెరిట్ సర్టిఫికేట్ మరియు మెడల్స్ ప్రధానం చేయడం జరిగింది. ఉత్తమ చీజజ అధికారి షీల్డ్ ను లెఫ్ట్ నెంట్ ఎం.డి.సలీం కు అందచేసారు. ఈ శిక్షణ శిబిరములో పాల్గొనడం అభినందనీయమని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు అన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎన్.సి.సి. అధికారి లెఫ్ట్ నెంట్ ఎం.డి.సలీం క్యాడేట్స్ ను అభినందించారు.

## మహేశ్వరరావు కుటుంబ సభ్యులకు చిట్టి బాబు పరామర్శ




**కోడూరు, జనవరి 20 (వార్తాప్రభ) :** కోడూరులో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన అరజా ఉమా మహేశ్వరావు కుటుంబ సభ్యులును అవనిగడ్డ మండల టీడీపీ అధ్యక్షులు యాసం చిట్టి బాబు పరామర్శించారు. మహేశ్వరరావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కొత్తపేట పీఏసీఎస్ అధ్యక్షులు యలవర్తి చిన్న,ఇంకొల్లు అశోక్ మహారాజ్ , మెకానిక్ ప్రసాద్,బట్టు వేణు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార కమిషనర్ గా నియమితులైన వజ్జా శ్రీనివాసరావుకు బీబీఏ అభినందన



విజయవాడ, జనవరి 20 (వార్తాప్రభ) : ప్రముఖ హైకోర్టు న్యాయవాది మరియు మాజీ బార్ కౌన్సిల్ మెంబర్ అయిన వజ్జా శ్రీనివాసరావు మంగళవారం సమాచార హక్కు చీఫ్ ఎగ్జిక్యూటివ్ కమిషనర్ గా సచివాలయంలోని సి ఎస్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బి బి ఏ నేతలు అభినందనలు తెలిపారు. స్టేట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఆఫీస్ ప్రధాన ఆఫీస్ నకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలసి బెజవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎ కె బాష మరియు ప్రముఖ న్యాయవాది మరియు తెలుగుదేశం పార్టీ స్పోక్స్ పర్సన్ గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్, న్యాయవాది మరియు తెలుగుదేశం లీగల్ సెల్ అధ్యక్షులు అయిన ఎం సత్యనారాయణ మరియు న్యాయవాది నోటరీ వెండర్ కొంగర సాయి మరియు అబ్దుల్ గఫూర్ మరియు ఇతర సభ్యులు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## సమాచార హక్కు కమిషనర్ గా నియమితులైన రవిబాబు కు బి.సి.నేత పి.ఎల్.పి.అభినందన



విజయవాడ,జనవరి 20 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ గా నియమితులై ఈరోజు పదవి బాధ్యతలు స్వీకరించినటువంటి వంటేరు రవిబాబు యాదవ్ కి అఖిలభారత యాదవ మహా సంఘం జాతీయ క్రమశిక్షణ సంఘ అధ్యక్షులు పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ అభినందనలు తెలియజేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు తాడేపల్లిలోని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కావేటి వినయానంద్ యాదవ్ కార్యాలయం నందు వారు వారితో పాటు సమాచార హక్కు చట్టం కమిషనర్ మరియు ఇతర సభ్యులు పదవీ బాధ్యత స్వీకరించడానికి అభినందిస్తున్నట్టు ఆయన తెలియజేశారు. అనేక దశాబ్దాలుగా ఒంటేరు రవిబాబు యాదవ్ యాదవ సామాజిక వర్గానికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలిచారని తెలుగుదేశం పార్టీలో కీలకమైనటువంటి స్థానంలో ఉంటూ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అందుకు ప్రతిఫలంగా రాష్ట్ర ప్రభుత్వ అధినేత వారి యొక్క సేవలను గుర్తించి ఈ పదవికి ఎంపిక చేయడాన్ని హర్షిస్తున్నట్టు నెల్లూరు రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కాటంరాజు దేవస్థానం కమిటీ అధ్యక్షులు అయిన గుమ్మా గంగరాజు యాదవ్, ప్రధాన కార్యదర్శులు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్, అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, తాళ్ల అల్లూరి కుమారి యాదవ్ తదితరులు అభినందించారు. త్వరలో ఒంటేరు రవిబాబు యాదవ్ ని కలిసి సన్మానిస్తామని కాటంరాజు దేవస్థాన కమిటీ సభ్యులు తెలియజేశారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

● గచ్చిబౌలి విద్యుత్ అధికారి ఏడీ ఈ శివ ప్రసాద్ కు వినతి పత్రం అందించిన బేరి



హైదరాబాద్,జనవరి 20 (వార్తాప్రభ) : గచ్చిబౌలి, డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై అధికారులకు వివరించడం జరిగిందనీ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తెలిపారు. నేతాజీ నగర్ కాలనీలో జనాభా పెరుగుతున్నదని కరెంటు వాడకం పెరుగుతున్న వోల్టేజ్ సమస్యలు అధికంగా ఉందని అధికారులకు వివరించారు. ముఖ్యంగా కాలనీలో కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు కొత్తవి ఏర్పాటు చేయాలని అధికారులకు ఏడీ ఈ శివ ప్రసాద్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వారు సానుకూలంగా స్పందిస్తూ తొందరలోనే కరెంటు సమస్య లేకుండా కొత్త ట్రాన్స్ఫార్మర్లు అమర్చి విద్యుత్ సమస్యలు ఉంటే సమస్యను పూర్తిగా నివారిస్తామన్నారు. అదేవిధంగా మూడు గల్లీలలో త్రీ సింగల్ ఫేస్ లైన్లో కూడా త్రీ ఫేస్ కరెంటుగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వారికి నేతాజీ నగర్ కాలనీ తరఫున అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, ఉపాధ్యక్షులు కే నరసింహ యాదవ్, ప్రసాద్ యాదవ్, రాఘవేంద్ర శర్మ, మౌలానా, తెలుగు సుభాష్ ముదిరాజ్, మణికట్ట, మరియు అసోసియేషన్ సభ్యులు దిశాక అధికారులకు ధన్యవాదాలు తెలిపినారు. కొన్ని వీధుల్లో సింగల్ ఫేస్ కరెంటు ఉండడం వల్ల లో వోల్టే ఇబ్బందులు ఎదురవుతున్నాయనీ, కారణంగా అక్కడ త్రీఫేస్ కరెంటు కండక్టర్స్ లాగాల్సిందిగా అధికారులకు చూపించడం జరిగింది. ఈ రోజు నల్లగండ్ల సెక్షన్ పరిధిలోని నేతాజీనగర్ కాలనీ లో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం తెలంగాణ విద్యుత్ శాఖ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడానికి చేపట్టిన వినూత్న కార్యక్రమమే బస్తీ బాట లో వాల్టేజ్ సమస్యలు, వదులుగా ఉన్న విద్యుత్ తీగలు, పాత స్థంబాలను పరిశీలించడం జరిగింది. వినియోగదారులకు అంతరాయం లేని, నాణ్యమైన విద్యుత్ అందించడం. ఈ కార్యక్రమంలో విద్యుత్ సబ్ ఇంజనీర్ కిషోర్ మరియు, శ్యామ్, ఎస్.వి. రాజు, రమేష్, నరేష్, పద్మారావు,రవీందర్,చరణ్, అశోక్,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సరైన అవగాహనతోనే సైబర్ నేరగాళ్లకు కళ్లెం

● ఆశ, భయం.. సైబర్ నేరగాళ్ల వలకు చిక్కేలా చేస్తాయి ● అనుమానాస్పద లింక్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి ● సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సీఐ ఎన్.శ్రీనివాస్



విజయవాడ,జనవరి 20 (వార్తాప్రభ) : ప్రజల కష్టార్జితాన్ని సైబర్ నేరగాళ్లు గద్దల్లా తన్నుకుపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సరైన అవగాహన ద్వారానే సైబర్ నేరగాళ్లకు కళ్లెం వేయొచ్చని విజయవాడ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సీఐ ఎన్. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నగరంలోని ఏపీ స్టేట్ గెస్ట్ హౌజ్ ప్రాంగణంలోని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో సైబర్ నేరాలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సీఐ ఎన్. శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఆధునిక సాంకేతిక ప్రపంచంలో ఒకవైపు మనం ఎన్నో సౌకర్యాలు పొందుతున్నాం.. ఇదే సమయంలో మరోవైపు సాంకేతికత ఆసరాతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని పేర్కొన్నారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయడం, సురక్షితంగా ఆన్‌లైన్ సేవలను వినియోగించే విధానాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఓటీపీలు, బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అనుమానాస్పద లింక్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆశ, భయం.. ఈ రెండే సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకునేందుకు కారణమవుతాయని.. అందువల్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సైబర్ నేరాలకు సంబంధించిన ఉదాహరణలు, ఇప్పటికే నమోదైన కేసులతో సహా వివరించి, ఎలా మోసాలు జరుగుతున్నాయో స్పష్టంగా తెలియజేశారు. డిజిటల్ అరెస్టులు, ఏసీబీ అధికారులమంటూ వచ్చే ఫేక్ కాల్స్ తదితరాలపైనా అవగాహన కల్పించారు. ఒకవేళ ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, గోల్డెన్ అవర్‌లో టోల్ ఫ్రీ నంబర్ (1930) ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. https://www.ntrpolice.in/ వెబ్సైట్ లోని సమాచారాన్ని కూడా పొంది, సరైన అవగాహనతో సైబర్ నేరగాళ్ల నుంచి రక్షణ పొందాలన్నారు. సైబర్ నేరాలపై కేవలం వ్యక్తిగతంగా కాకుండా, బంధువులు, స్నేహితులు, స ద్యోగులతో కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సీఐ ఎన్. శ్రీనివాస్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బీడబ్ల్యూ దాసన్, డీఐపీఆర్వో కేవీ రమణరావు, అడిషనల్ పీఆర్వో కె.రవి, ఏవీ సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల డీసీవో ఎ.మురళీకృష్ణ, భూ సేకరణ కోర్టు రిజిస్ట్రార్ ఎన్.సూర్యనారాయణ, ఐ అండ్ పీఆర్, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవా ట్రస్టు, సాంఘిక సంక్షేమ గురుకులాలు, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓఎన్జీసీ సిఎస్ఆర్ నిధులతో గ్రామాలలో మౌలిక సదుపాయాలు - జిల్లా కలెక్టర్



కృత్తివెన్ను,జనవరి 20 (వార్తాప్రభ) : కార్పొరేట్ సామాజిక బాధ్యత(సిఎస్ఆర్) కింద ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కార్పొరేషన్(ఓఎన్జీసీ) అందించే నిధులతో గ్రామాలలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఆయన కృత్తివెన్నులోని మండల తహసీల్దారు కార్యాలయంలో పెడన నియోజకవర్గ శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ కలిసి ఓఎన్జీసీ సిఎస్ఆర్ నిధుల వినియోగంపై సంబంధిత అధికారులతో చర్చించారు. చినపాండ్రాకలోని ఓఎన్జీసీ కార్యాచరణ ప్రాంతంలో (ఆపరేషనల్ ఏరియా) ఉన్న కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాల్లో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా చినపాండ్రాక, బంటుమిల్లి, కొమళ్ళపూడి, యండపల్లి, ములపర్రు, మల్లేశ్వరం తదితర గ్రామాలలో రహదారుల అభివృద్ధి, మంచినీటి పైపులైన్ల ఏర్పాటు, ఫిల్టర్ బెడ్ల అభివృద్ధి, స్మశాన వాటికల అభివృద్ధి, ఓవర్ హెడ్ ట్యాంక్ ల నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్య పరీక్ష పరికరాలు, కాలువ గట్ల బలోపేతం తదితర పనులకు సంబంధించిన పురోగతిపై చర్చించారు. నిర్ణీత సమయంలో ఆయా పనులు చేపట్టని క్రమంలో నిధులు వెనక్కి వెళ్ళిపోయే అవకాశం ఉందని, ప్రత్యేక శ్రద్ధ పెట్టి పెండింగ్లో ఉన్న పనులకు ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి ఓఎన్జీసీ అధికారులకు సమర్పించాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో బందరు ఇన్చార్జి ఆర్డీవో పోతురాజు, ఓఎన్జీసీ హెచ్ ఆర్ చీఫ్ జనరల్ మేనేజర్ రామారావు, ఎసెట్ సపోర్ట్ మేనేజర్ కె వి కె రాజు, జనరల్ మేనేజర్ శివకుమార్, ల్యాండ్ అక్విజేషన్ మేనేజర్ కిషోర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఆనంద్, తహసిల్దార్ శశి కుమార్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



కిర్లంపూడి,జనవరి 20 (వార్తాప్రభ) : కిర్లంపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని మంగళవారం భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు సోమయాజుల సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి, శ్రీచక్రానికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, సాయంత్రం లలిత సహస్రనామ పారాయణం, దీపోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని కూటమి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంపట్ల ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేయడమే కాకుండా, ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా,ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరంతోపాటు చుట్టు ప్రక్కల పలు గ్రామాలకు చెందిన ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు. అనంతరం కమిటీ వారు భక్తుల సహకారంతో ఏర్పాటు చేసిన అల్పాహారం అందజేశారు.

# బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కృషి చేద్దాం-ఐ.అన్నమ్మ

● చెవుటూరులో బాల్య వివాహాల నిర్మూలనపై 100 రోజులు జాతీయ ప్రచార కార్యక్రమం



జి.కొండూరు,జనవరి 20 (వార్తాప్రభ) : బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కృషి చేద్దామని ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టుపరిధిలోని వెలగలేరు సెక్టర్ సూపర్వైజర్ ఐ.అన్నమ్మ పేర్కొన్నారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమాన్ని మండలంలోని చెవుటూరు గ్రామం బిసి ఏరియా అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించాం. ముందుగా సెక్టార్ సూపర్వైజర్ అన్నమ్మ బాల్య వివాహాల నిర్మూల నపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రభుత్వం కొన్ని చట్టాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. బాల్య వివాహాలకు పాల్పడితే శిక్షలు అవుతారని వెల్లడించారు. బాల్య వివాహాలు నిర్మూలించేందుకు విద్యను ప్రోత్సహించడం, సామాజిక చైతన్యం, ఆర్థిక సహాయం, కమ్యూనిటీ భాగస్వామ్యం అవసరం అన్నారు. దీనివల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుకు రక్షణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కృపావరం, ఎన్. వరలక్ష్మి, ఎస్.మరియమ్మ, డి. మల్లేశ్వరమ్మ,ఏరియాలోని తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులపై రైతులు అవగాహన పెంచుకోవాలి


-పొలం పిలుస్తుంది లో ఎఓ,నాగం సుధామాధురి

కిర్లంపూడి,జనవరి 20 (వార్తాప్రభ) : ఎరువులు యాజమాన్యంపై రైతులు అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధా మాధురి అన్నారు. మంగళవారం కిర్లంపూడి మండలం సోమవారం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి నాగం సుధామాధురి మాట్లాడుతూ ప్రస్తుతం దమ్ములు చేస్తున్నందున దమ్ములో వేయవలసిన ఎరువులు గురించి రైతులకు వివరించారు. పంట కాలములో తప్పనిసరిగా రెండుసార్లు పొటాస్ ఎరువులు వేసుకోవాలని సూచించారు. పంట పండించే ప్రతి రైతు విధిగా పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. నానో ఎరువులు, ఎపీఎఫ్ఆర్ పథకాలుపై రైతులకు వివరించడమే కాకుండా, సోమవారం గ్రామంలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.




ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు లింగేశ్వర్ పలు రైతులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుంది: యార్లగడ్డ



గన్నవరం,జనవరి 20 (వార్తాప్రభ) : అనారోగ్య కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇద్దరు లబ్ధిదారులకు సుమారు రూ.7 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఎల్ఓసీ పత్రాలను గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. ఈ సందర్భంగా బుద్ధవరం గ్రామానికి చెందిన వల్లె రామారావుకి వైద్య చికిత్స నిమిత్తం రూ.3,04,687, అలాగే వీరపనేని గూడెం గ్రామానికి చెందిన పఠాన్ రిహాన్ ఖాన్ కి రూ.4,00,807 చొప్పున ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, ఆపద సమయంలో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తూ, అవసరమైన వైద్య చికిత్సకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు.

## దత్తాత్రేయ కాలనీలో మౌలిక వసతుల పరిశీలన

● డ్రైనేజ్ పనులు పూర్తి చేస్తా ● కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి ● నాయకులతో పరిశీలించిన హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.



ఎల్బీనగర్,జనవరి 20 (వార్తాప్రభ) : హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటించారు. కాలనీలో మిగిలి ఉన్న భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ సమస్యను పరిశీలించి, తమ పదవీ కాలంలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గత ఐదు సంవత్సరాలుగా డివిజన్‌లో డ్రైనేజ్, మంచినీటి పైప్‌లైన్లు, సీసీ రోడ్ల వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## విశ్వ మానవతకు అర్థం పట్టిన మహిళామణి డొక్కా సీతమ్మ - అవుటుపల్లి విజయ కుమారి



విజయవాడ, జనవరి 20 (వార్తాప్రభ) : సెంట్రల్ నియోజకవర్గం 58వ డివిజన్ కృష్ణ టల్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగినది. మన భావితరం వారికి ఇన్స్పిరేషన్ గా ఉండాలని విశ్వమానవతకు అర్ధం పట్టిన మహిళామణి డొక్కా సీతమ్మ గారి ట్రస్ట్ ద్వారా అనేకమంది దాతలతో ఒక కూటమి ఏర్పడి అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే మంచి ఆలోచనతో మేమే స్వయంగా వండి అందరికీ అభిమానంతో పెట్టడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి 200 మంది పైగా వచ్చి భోజనం చేశారు. ఆ భగవంతుని ఆశీస్సులు దాతల సహాయంతో ఈ అన్నదానాన్ని నిత్యాన్నదానంగా చేసి పేదవారికి సేవ చేసుకునే భాగ్యాన్ని కలగజేయాలని డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు అవుటుపల్లి విజయ కుమారి కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు అభిలాష్, పల్లా ఉమామహేశ్వరి, వినీత అనిల్, మెట్టు కావ్య,టీడీపీ పార్టీ సభ్యులు ఆల రామారావు గారు, మల్లంపాటి రవికుమార్, మల్లంపాటి శ్రీనివాస్, హరిణిక పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



కూకట్ పల్లి,జనవరి 20 (వార్తాప్రభ) : శ్రీ వాసవి కన్యాక పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు మంగళవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘంలో నిర్వహించిన వేడుకలకు సంఘం అధ్యక్షుడు పార్శి ప్రకాష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి తెరాల శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి అన్నయ్య గుప్తాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సంఘం సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**అవోప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవం లో భాగంగా మంగళవారం ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోప) మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు వాసవి మాత చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పెంద్యాల నాగరాజు సీనియర్ నాయకులు రఘువంశీ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188